




# వార్తాప్రభ


RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 332 | ది. 18-3-2026 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 332 | Date : 18-3-2026 | Wednesday | Pages : 8 | Rs.1/- |


# దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం మరో కానుక

- రేపు 'దివ్యాంగ శక్తి' పథకం ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- రాష్ట్రమంతటా దివ్యాంగులకు ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం
- 40 శాతం వైకల్యం దాటిన దివ్యాంగులకు పథకం వర్తింపు
- 4 నుంచి 21 వర్గాల దివ్యాంగులకు 'దివ్యాంగ శక్తి' విస్తరణ
- వెంట వచ్చే సహాయకులకు ఛార్జీల్లో 50 శాతం రాయితీ
- 12.76 లక్షల మంది దివ్యాంగులు, సహాయకులకు లబ్ది
- ఏడాదికి రాష్ట్ర ప్రభుత్వానికి రూ.207 కోట్ల వ్యయం
- ప్రతీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేల చేతుల మీదుగా పథకానికి శ్రీకారం

**అమరావతి, మార్చి 17 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఉగాది కానుక ప్రకటించింది. ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలోని దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేలా 'దివ్యాంగ శక్తి' పథకాన్ని తీసుకొచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పథకానికి బుధవారం అమరావతిలో శ్రీకారం చుడతారు. అలాగే ప్రతీ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే దివ్యాంగ శక్తిని ప్రారంభించనున్నారు. ఈ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుందని మరోసారి నిరూపించింది. గతేడాది డిసెంబర్ 3న నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని మాటిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఈరోజు ఆ మాట నిలబెట్టుకున్నారు.




**'స్త్రీశక్తి' బస్సులే 'దివ్యాంగ శక్తి'కి వర్తింపు..** ప్రస్తుతం 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు, 100 శాతం కంటి చూపు కోల్పోయిన వాళ్లకు, 100 శాతం మూగ, చెవిటి వారికి, అలాగే 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న మానసిక దివ్యాంగులు మాత్రమే ఏపీఎస్ ఆర్టీసీ సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో వీరికి 50 శాతం రాయితీ లభిస్తోంది. 100 శాతం అంధత్వం, మానసిక వైకల్యం ఉన్నవారితో వచ్చే సహాయకులకు 50 శాతం రాయితీ లభిస్తోంది. అయితే 'దివ్యాంగ శక్తి' పథకం కింద దివ్యాంగులకు పూర్తిగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. 40 శాతం, లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు అందరికీ స్త్రీశక్తి పథకం కింద వర్తించే బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోంది. అంటే దివ్యాంగులు ఇకపై సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఒక్క రూపాయి కూడా ఛార్జీ లేకుండా రాష్ట్రమంతా ప్రయాణం చేసే వెసులుబాటు లభించింది. అంతేకాదు, వారితో పాటు వచ్చే సహాయకులకు ఈ బస్సుల్లో 50 శాతం రాయితీ లభిస్తుంది.

**4 నుంచి 21 వర్గాలకు పథకం విస్తరణ..** ఇప్పటివరకు కేవలం 4 వర్గాల దివ్యాంగులకు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండేది. ఇకపై 21 వర్గాల దివ్యాంగులకు ఈ సౌకర్యాన్ని విస్తరించింది. శారీరక-మానసిక దివ్యాంగులు, ఆటిజం, నాడీ సంబంధ వ్యాధులు, పార్కిన్సన్స్, తలసేమియా, హీమోఫిలియా, సికిల్ సెల్ వంటి వ్యాధిగ్రస్తులకు ఈ పథకంతో భరోసా కలుగుతుంది. ప్రస్తుతం 1.71 లక్షల దివ్యాంగులకే లబ్ది చేకూరుతుండగా... పథకం విస్తరణతో ఇకపై 11.16 లక్షల మంది దివ్యాంగులకు ప్రయోజనం కలుగుతుంది. వీరిలో పురుషులు 6.86 లక్షల మంది ఉన్నారు. అలాగే ఇప్పటివరకు 33,800 మంది సహాయకులకే రాయితీ లభిస్తుండగా... ఇకపై 1.60 లక్షల మంది సహాయకులకు 50 శాతం రాయితీ లభించనుంది. దీంతో ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందే మొత్తం లబ్దిదారుల సంఖ్య 2.05 లక్షల నుంచి 12.76 లక్షలకు పెరగనుంది.

**7,264 బస్సుల్లో ఉచిత ప్రయాణం..** ఈరోజు నుంచి స్త్రీ శక్తి పథకం వర్తించే 7,264 బస్సుల్లో దివ్యాంగులు కూడా ఉచితంగా ప్రయాణించవచ్చు. ఏపీఎస్ ఆర్టీసీలో సుమారు 73 శాతం బస్సులకు ఈ పథకాన్ని వర్తింప చేశారు. ఇప్పటికే దివ్యాంగులు, వారి సహాయకులకు 3 సంవత్సరాల కాలానికి ఇచ్చిన పాసులు ఈ కొత్త పథకం ద్వారా ఉచిత ప్రయాణం చేసేందుకు ఉపయోగపడతాయి. ఉచిత ప్రయాణానికి అవసరమైన డిజిటల్ పాస్‌లు మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ యాప్, ఏపీఎస్ ఆర్టీసీ యాప్ ద్వారా పొందవచ్చు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్లలోని 134 కౌంటర్లలో దివ్యాంగులకు సేవలు అందుతాయి. ఈ యాప్స్‌ను సదరం యాప్‌తో అనుసంధానించినందున ఫిజికల్ సర్టిఫికేట్ చూపించాల్సిన అవసరం లేదు. క్యూఆర్ కోడ్‌తో ఉచిత డిజిటల్ పాస్‌లు జారీ చేస్తారు.

**ఏడాదికి రూ.207 కోట్ల వ్యయం..** ఈ పథక అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం రూ.207 కోట్లు సబ్సిడీ అందిస్తుంది. దివ్యాంగుల్లో సామాజిక భాగస్వామ్యాన్ని పెంచేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం ఇది. స్త్రీ శక్తి పథకంతో రాష్ట్రంలో మహిళలకు ఆర్థిక వెసులు బాటు, సాధికారత కల్పించింది. గతేడాది ఆగస్ట్ 15న స్త్రీశక్తి పథకం ప్రారంభిస్తే... ఈ మార్చి 15 నాటికి... అంటే 7 నెలల్లో 52 కోట్ల ప్రయాణాలు మహిళలు ఉచితంగా చేశారు. దీనికి ఇప్పటికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1,826 కోట్లు రాయితీ భరించింది. మహిళల ఉచిత ప్రయాణాలకు రోజుకు ప్రభుత్వం రూ.8.57 కోట్లు ఖర్చు పెడుతోంది. సగటున 24.38 లక్షల మంది స్త్రీ శక్తిని రోజూ వినియోగించుకుంటున్నారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే ప్రతీ వందమందిలో 37 మంది మగవాళ్లు ఉంటే, 63 మంది మహిళలే ఉంటున్నారు. ఇది స్త్రీ శక్తి పథకం ఎంతలా సూపర్ హిట్ అయ్యిందో చెబుతోంది. దివ్యాంగ శక్తి కూడా ఇంతే ఆదరణ పొందుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దివ్యాంగులకు సమాజంలో సరైన స్థానం, గుర్తింపు, గౌరవం కల్పిస్తామన్న మాటను ముఖ్యమంత్రి చంద్రబాబు 'దివ్యాంగ శక్తి' పథకం ప్రవేశ పెట్టడం ద్వారా మరోసారి నిలబెట్టుకున్నారు.

## 500 కోట్ల భోజనాలు: అక్షయపాత్రకు సీఎం చంద్రబాబు ప్రశంసలు



**అమరావతి ,మార్చి 17 (వార్తాప్రభ) :** అక్షయపాత్ర ఫౌండేషన్ సేవలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మనస్ఫూర్తిగా అభినందించారు. సంస్థ 25 ఏళ్లు పూర్తి చేసుకోవడంతో పాటు, 500 కోట్ల భోజనాలు అందించిన అద్భుతమైన మైలురాయిని చేరుకోవడంపై ఆయన ప్రశంసలు కురిపించారు. మానవసేవ ద్వారా, ముఖ్యంగా నిరుపేదలకు అండగా నిలవడం ద్వారా ఉత్తమ ప్రపంచాన్ని నిర్మించగలమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారి సమక్షంలో రాష్ట్రపతి భవన్‌లో ఈ మైలురాయిని చేరుకోవడం అభినందనీయం. అక్షయపాత్ర సమాజానికి, ముఖ్యంగా పిల్లలకు అందిస్తున్న సేవలు ఎనలేనివి" అని పేర్కొన్నారు. పీఎం పోషణ్ వంటి కార్యక్రమాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో అన్నా క్యాంటీన్ల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు భోజనం అందించడంలో అక్షయపాత్ర కీలక భాగస్వామిగా ఉందని ఆయన గుర్తుచేశారు. దేశ భవిష్యత్తుకు పోషణ అందిస్తున్న ఈ సంస్థ సేవలు "సుపోషిత్, సుశిక్షిత్, వికసిత్ భారత్" నిర్మాణానికి దోహదపడుతున్నాయని చంద్రబాబు కొనియాడారు. భవిష్యత్తులోనూ అక్షయపాత్ర మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

## అక్షయపాత్ర ఫౌండేషన్‌కు మంత్రి లోకేశ్ అభినందనలు

**అమరావతి ,మార్చి 17 (వార్తాప్రభ) :** అక్షయపాత్ర ఫౌండేషన్‌కు రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 25 ఏళ్లలో దేశవ్యాప్తంగా పాఠశాల విద్యార్థులకు 500 కోట్ల భోజనాలను అందించి అరుదైన ఘనత సాధించడంపై ఆయన ప్రశంసలు కురిపించారు. ఈ మహత్తర సేవకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం అందించే 'పీఎం పోషణ్' పథకం పురస్కారాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఫౌండేషన్ అందుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు.




# క్యాంపస్ సెలక్షన్ లో టి జె పి ఎస్ పి జి గణిత శాస్త్ర విద్యార్థులు ఎంపిక



**గుంటూరు,మార్చి 17 (వార్తాప్రభ) :** స్థానిక తెల్లాకుల జాలయ్య పోలిశెట్టి సోమసుందరం పి జి కళాశాల ( స్వయం ప్రతిపత్తి ) యం ఎస్ సి గణిత శాస్త్ర విద్యార్థులు 12 మంది భాష్యం విద్యాసంస్థల వారు నిర్వహించిన క్యాంపస్ ప్లేసెమెంట్ లో తమ ప్రతిభ చూపి ఉద్యోగాలకు ఎంపికయ్యారని పి జి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ అనితా దేవి పేర్కొన్నారు.ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు చెవుతూ భావి తరాలను ప్రపంచానికి అందించే అమూల్యమైన ఉద్యోగం అధ్యాపక ఉద్యోగమని అటువంటి ఉద్యోగాలు సాధించిన మీరు ఉద్యోగాలు చేసే సంస్థలలో అంకిత భావాలతో విధులు నిర్వహించాలని, సమయపాలన, భవిష్యత్తు ప్రణాళిక,సామాజిక బాధ్యత వంటి అంశాలతో విద్యార్థులను అభివృద్ధి మార్గంలో ప్రయాణించే దిశగా ముందుకు నడిపించాలని ప్రిన్సిపాల్ చెప్పారు.ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు పొందిన వారిని కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండట్ కె వి బ్రహ్మం, గణిత శాస్త్ర విభాగాదిపతి సాధన,అనసూయ మరియు ఇతర అధ్యాపకులు అభినందనలు తెలియచేశారు

# షార్ట్ టర్మ్ ఎంసెట్ - నీట్ క్లాసులు ప్రారంభం కె.వి.ఆర్



**విస్సన్నపేట,మార్చి 17 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో బస్టాండ్ కు దగ్గరలో కె.వి.ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కాలేజ్ నందు 23వ తేదీ నుండి ఇ ఏ పి సెట్ ( ఎంసెట్), నీట్ 20 26 పరీక్షలకు టాప్ మోస్ట్ ఫ్యాకల్టీ ల ద్వారా కోచింగ్ ఇస్తున్నట్లు సంస్థ అధినేత కె.వి.ఆర్ తెలియజేశారు. డైలీ వీక్లీ మరియు గ్రాండ్ టెస్ట్ లు నిరంతర పర్యవేక్షణలో నిర్వహించనున్నామని ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీ నందు అత్యధిక మార్కులు స్కోర్ చేసేందుకు స్పెషల్ ఫోకస్ పెట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా బాలికలకు విసన్నపేట మండల కేంద్రంలో బస్టాండ్ కు దగ్గరలో వాక్ బుల్ డిస్టెన్స్ లో తమ కాలేజీ ఉన్నదని కార్పొరేట్ స్థాయి కోచింగ్ ను గ్రామీణ ప్రాంతాలలో అందుబాటులోకి తెచ్చామన్నారు.

# నేటి సమాజంలో మీడియా పాత్ర కత్తి మీద సామే

## ●తిరువూరు నియోజకవర్గ టిడిపి యువ నాయకుడు ● ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు



**విస్సన్నపేట,మార్చి 17 (వార్తాప్రభ) :** నేటి సమాజంలో మీడియా పాత్ర కత్తి మీద సాము వంటిదేనని రవి కాంచని చోట కవి కాంచును అన్న చందంగా ఎండా వాన చలి రాత్రి పగలు లెక్కచేయకుండా మీడియా సోదరులు వార్తా సేకరణ చేస్తున్నారని ప్రవాసాంధ్రుడు టిడిపి యువ నాయకుడు వల్లభనేని గిరిబాబు అన్నారు. తెలంగాణ రాజధాని లో జరిగిన ఒక భేటీలో ఏబీఎన్ ఆర్కే ను ఆయన కలిశారు. ప్రజా సమస్యల వెలుగులోకి తీసుకురావడానికి జర్నలిస్టు పాత్ర మరపురానిది మరువలేనిది మహోన్నతమైనదని గిరిబాబు చెప్పారు. వరదలు వాగులు కరోనా పిడుగుపాటు సప్త సముద్రాలు అవతలి ఉన్న సమాచారను జర్నలిస్టులు ఆడియో వీడియోల రూపాలులో సమాజానికి అందిస్తున్నారని సమాజంలో ముఖ్య భూమిక జర్నలిస్టులదే అని తెలియజేశారు.

# రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం

## -మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకివీరాస్వామి



**నందిగామ,మార్చి 17 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని కంచల గ్రామంలో రైతు సేవలో- మన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరస్వామి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రైతులకు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కరపత్రం ఇచ్చి గ్రామ నాయకులతో కలిసి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా శ్రీవీరంకి వీరాస్వామి మాట్లాడుతూ రైతులకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రైతులకు అందిస్తున్న అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా రైతులకు ఇస్తున్న పీఎం కిసాన్ పథకం మొత్తం మూడు విడతలగా రైతులకు ఇచ్చినమాట ప్రకారం రూ 20,000 రూపాయలు ఇచ్చిన ప్రభుత్వం మన ప్రభుత్వం మన మంచి ప్రభుత్వం అని వీరాస్వామి పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వానికి,ఈ మంచి ప్రభుత్వానికి అన్ని రకాలుగా అండగా నిలవాలని రైతులు సహకారం అందించాలని వీరాస్వామి రైతులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామిరెడ్డి శ్రీనివాసరావు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రామిరెడ్డి సుబ్బారావు,మందడపు వెంకట్రావు, రైతులు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# వాటర్ బాటిళ్ల ధరల పెంపు!

## -ముడి పదార్థాల ధరలు పెరగడంతో నిర్ణయం



**విజయవాడ,మార్చి 17 (వార్తాప్రభ) :** యుద్ధం నేపథ్యంలో ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ సీసాల ధరలు మరోసారి పెరగనున్నాయి. ముడి పదార్థాలు, ప్యాకేజింగ్ సామగ్రి ధరలు గణనీయంగా పెరగడంతో నీటి సీసాల తయారీ ఖర్చులు భారీగా పెరిగాయని తయారీదారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాల తయారీదారులు సమావేశమై నీటి సీసాల ధరలను పెంచాలని నిర్ణయించారు. తయారీదారుల సంఘం ప్రకటన ప్రకారం, ప్లాస్టిక్ ప్రీఫార్మ్ ధర కిలోకు రూ.110 నుంచి రూ.190కు పెరిగింది. బాటిల్ క్యాప్ ధర ఒక్కటికి రూ.0.22 నుంచి రూ.0.40కు పెరిగింది. అలాగే పీవీసీ స్లీవ్ రూ.0.20 నుంచి రూ.0.30కు, లేబుల్ ధర కిలోకు రూ.300 నుంచి రూ.430కు పెరిగింది. కార్గేటెడ్ బాక్స్ ధర ఒక్కదానికి రూ.11 నుంచి రూ.14కు, ష్రింక్ ఫిల్మ్ ధర కిలోకు రూ.115 నుంచి రూ.250కు పెరిగినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా అడ్హెసివ్ టేప్ ధర కూడా రూ.280 నుంచి రూ.400 వరకు పెరిగింది. ఈ ముడి పదార్థాల ధరల పెరుగుదల కారణంగా ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ ఉత్పత్తి ఖర్చు గణనీయంగా పెరిగిందని తయారీదారులు తెలిపారు. మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఒక్క కేసు (పెట్టె) పై సుమారు రూ.25 వరకు ధర పెంచాలని సంఘం సభ్యులకు సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 140 కోట్లకు పైగా జలజార్ మార్కెట్ ఉన్నట్లు అంచనా. రోజువారీ వినియోగంలో ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ కీలక పాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా వేసవి కాలంలో నీటి సీసాల వినియోగం మరింత పెరుగుతుందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలకంటే పట్టణ ప్రాంతాల్లో వీటి వినియోగం ఎక్కువగా ఉందని వారు పేర్కొన్నారు. పరిశ్రమ వర్గాల అంచనా ప్రకారం వేసవి కాలంలో నీటి సీసాల వినియోగం సాధారణం కంటే 15--20 శాతం వరకు పెరుగుతుంది. అందువల్ల ధరల పెంపు ప్రభావం వినియోగదారులపై పడే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. మార్కెట్ పరిస్థితులను బట్టి భవిష్యత్తులో ధరల్లో మరిన్ని మార్పులు ఉండే అవకాశముందని తయారీదారుల సంఘం తెలిపింది. అయితే తయారీ ఖర్చులు పెరగడం వల్ల ధరల పెంపు తప్పనిసరి అయిందని సంఘం అధ్యక్షుడు పిన్నమనేని ధనప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఎ. శ్రీనివాస్ పేర్కొన్నారు. పంపిణీదారులు, వినియోగదారులు ఈ మార్పులను గమనించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఆఖరి రక్తపు బిందువు వరకు వైసిపి కే సేవ చేస్తా

## -తాత కుంట్ల గ్రామ వైసిపి అధ్యక్షులు షేక్ కాలీషావలి



**విస్సన్నపేట,మార్చి 17 (వార్తాప్రభ) :** నాడు దివంగత జననేత వైయస్ రాజశేఖర రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ముస్లిం కుటుంబాలకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించారని పాత కుంట్ల గ్రామ వైసీపీ అధ్యక్షులు షేక్ కలిషా వలి మీడియా సమావేశంలో తెలియజేశారు. ఆయన కుమారుడు వైయస్ జగన్మోహన రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించి కులమత రాజకీయాలకతీతంగా నవ్యాంధ్ర రెండవ ముఖ్యమంత్రిగా నవరత్న పథకాలతో గ్రామ వాలంటీర్ల వ్యవస్థను సంధానంగా గ్రామ సచివాలయాలు కేంద్రాలుగా సూర్యోదయానికి ముందే ప్రతి నెల ఒకటవ తేదీన వికలాంగ వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళ చేనేత గీత డప్పు కళాకారులు హెచ్ఐవి బాధితులు తలసేమియా వ్యాధిగ్రస్తులు తదితరులకు తలుపు తట్టి మరి పింఛన్లు అందించిన చరిత్ర జగనన్నదేనన్నారు. సుదీర్ఘకాలంగా తాతకుంట్ల గ్రామ వైసీపీ పార్టీ అధ్యక్షుడిగా తాను అందిస్తున్న సేవలకు గుర్తింపుగా తనను మరలా గ్రామ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నిక చేయటం పట్ల జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామిదాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు ఆశీస్సులతో తాతకుంట్ల గ్రామ ప్రజల సహాయ సహకారాలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తానని మనసా వాచా కర్మణా అంతఃకరణ శుద్ధిగా ఆత్మ ప్రబోధానుసారం నా శరీరంలోని తుది రక్తపు బిందువు వరకు సేవలందిస్తానన్నారు.

# గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు



**అమలాపురం,మార్చి 17 (వార్తాప్రభ) :** గాలికుంటు వ్యాధిని 2030 నాటికి పూర్తిగా నియంత్రించాలని లక్ష్యంతో వ్యాధి నివారణ టీకాలు ఏడాదిలో రెండు సార్లు క్రమం తప్పకుండా వేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టరు టి. నిశాంతి తెలిపారు.గాలి కుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమ గోడ పత్రికను జిల్లా జాయింట్ కలెక్టరు మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ఆవిష్క రించారు.జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ టీకాల కార్యక్రమాన్ని మార్చి 16 నుండి ఏప్రిల్15 వరకు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. 4 నెలల వయసు పైబడిన ఆవు, గేదె జాతి పశువులకు ఈ టీకాలు వేయనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తగా టీకాలు వేయించడం చాలా ముఖ్యమన్నారు.రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. 32వ విడత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ఈనెల 16 సోమవారం నుండి ప్రారంభం అయింద న్నారు.జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పలు మండలాలను పశు సంవర్ధకశాఖ పరిధిలో టీకాలు వేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు . ఈ గాలి కుంటు వ్యాధి నివారణా టీకాల కార్యక్రమాన్ని ఈనెల 16నుండి వచ్చే నెల ఏప్రిల్ 15 వ తారీకు వరకూ నెల రోజుల పాటు నిర్వహిస్తారన్నారు.ఈ ఉచిత టీకాల గోడపత్రిక ఆవిష్క రణ సందర్భంగా పశుసం వర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ కె భవానీ ప్రసాద్ మాట్లాడుతూ. ప్రతి పాడి పశువుకూ 4 నెలలు నిండిన దూడ దగ్గర నుంచి అన్ని వయ సుల్లో ఉన్న పశువులకూ ఈ టీకాలను ప్రభుత్వం ఉచితంగా వేస్తున్నదని వెల్లడించారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.పశువుల మకాముల్లో వదలకుండా ఇళ్ల వద్దనే కట్టుకునే విధంగా సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. పశువుల్లో గాలికుంటు (ఫుట్ అండ్ మౌత్ డిసీజ్) వ్యాధి అంటువ్యాధనీ ఇది పాడి పశువులు,గేదెలు, గొర్రెలు,మేకల్లో ఎక్కువగా కనిపి స్తుందన్నారు. ఈ వ్యాధి నివారణకు శుభ్రత, సరైన ఆహారం, ముఖ్యంగా ప్రభుత్వ ఉచిత టీకా కార్యక్రమాలు కీలకం అయ్యాయన్నారు. పశుశాలలు,పాకలను శుభ్రంగా ఉంచాలని కలుషిత నీరు,గాలి నుండి రక్షణ కల్పించాలన్నారు. సరైన ఆహారం, తాగునీరు సరఫరా చేస్తూ వ్యాధి సోకిన పశువుల ఆరోగ్య పరిరక్షణకు సిబ్బంది పాటుపడాలన్నారు. పశుసంవర్ధక శాఖ సిబ్బందికి పశువుల రైతులు సహకరించి వారి పశువులకు టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్ .విజయ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.


# రావెళ్ళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

## -ముఖ్య అతిథిగా హాజరైన ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు.




**చల్లపల్లి/అవనిగడ్డ: మార్చి 17 (వార్తాప్రభ) :** ప్రపంచ శాంతికై పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు పాటిస్తూ అల్లాహ్ చూపిన మార్గంలో పయనిస్తున్న ముస్లింలకు ఎపిఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం స్థానిక చంద్రు రాజేశ్వర రావు వికాస కేంద్రంలో ఆర్ కె కన్వెన్షన్ అధినేత ,రావెళ్ళ కృష్ణ సేవా సమితి అధ్యక్షులు రావెళ్ళ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు మాట్లాడుతూ ముస్లీంల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.తాను ఎంపిగా ఉన్న సమయంలో ముస్లింల అభివృద్ధికి చేసిన కేటాయింపులను వివరించారు. నిర్వాహకులు రావెళ్ళ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ మృతి సామరస్యానికి ,ప్రేమాభిమానాలకు మన ప్రాంతం ఆదర్శంగా నిలుస్తుందన్నారు.ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు.స్వచ్ఛాంద్ర కార్పోరేషన్ డైరెక్టర్ బోలెం నాగమణి,బిసి చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్ , షేక్ నబీ ,మోర్ల రాంబాబు,రావెళ్ళ సేవా సమితి ప్రతినిధులు పరుచూరి సురేష్ బాబు,విజయ కుమార్ ,వక్కలగడ్డ పిఎసిఎస్ చైర్ పర్సన్ మల్లిఫెద్ది దుర్గా మహేష్ తదితరులు పాల్గొన్నారు.ముందుగా మృతి గురువుల పర్యవేక్షణలో ప్రత్యేక నమాజ్ చేశారు.

# సేవతోనే జీవితం సార్ధకం, అలయిన్స్ సేవలను విస్తరించాలి: డా. చప్పిడి




**కాకినాడ,మార్చి 17 (వార్తాప్రభ) :** కాకినాడ నాగమల్లి తోట జంక్షన్ ఐ.ఎం.ఏ హాల్ నందు అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 106 కన్వెన్షన్ ను జిల్లా గవర్నర్ అలై పెంకె గోవిందరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ కమిటీ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ సేవతోనే జీవితం సార్థకం అవుతుందని మానవ జన్మ కు ఏదో ఒక సేవ కార్యక్రమాలు చేసి పరులకు సహాయపడాలని అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ లో డిస్ట్రిక్ట్ 106 కి ప్రత్యేక గుర్తింపు ఉంది అని జిల్లాలో ప్రతి క్లబ్ ఎన్నో మంచి మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తున్నాయి అని ఈ సంవత్సరం మొత్తం గవర్నర్ గోవిందరాజు ఆధ్వర్యంలో ప్రతి క్లబ్ కూడా మంచి మంచి సేవ కార్యక్రమాలు అంతర్జాతీయ సదస్సులో గోవిందరాజుకి 100% జిల్లా గవర్నర్ అవార్డు రావడం జరిగింది అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాబోయే మూడు సంవత్సరాలకు గవర్నర్ల ఎన్నిక జరిగింది ఈ ఎన్నికల అధికారిగా డాక్టర్ చప్పిడి బాధ్యతలు చేపట్టి ఈ సంవత్సరం గవర్నర్ గా కె వి వి. సత్యనారాయణ, అలాగే వైస్ గవర్నర్ వన్ గా మాధవరావు, వైస్ గవర్నర్ టూ గా వాణిశ్రీని ఎన్నిక చేయడం జరిగింది. అనంతరం గత సంవత్సరం సేవా కార్యక్రమాలు చేసి నా ఉత్తమ క్లబ్బులకు,క్లబ్ సభ్యులకు అవార్డుల ప్రధానం చేయడం జరిగింది.అనంతరం గవర్నర్ పెంకే గోవిందరాజు మాట్లాడుతూ తన పదవికి వన్నె తెచ్చేలా సేవా కార్యక్రమాలు చేసి సహాయ సహకారాలు అందించిన ప్రతి క్లబ్బులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వ్యాఖ్యాతగా వ్యవహరించిన శశికళను జిల్లా క్యాబినెట్ కార్యదర్శి పెంకే శివకుమార్ ను డాక్టర్ చప్పిడి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిధులను సత్కరించారు. కార్యక్రమంలో అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇన్నర్ విల్ కమిటీ సభ్యులు మాటూరి శిరీష, జిల్లా కార్యదర్శి పెంకే.శివకుమార్, కోశాధికారి కిరణ్ కుమార్, పి. డి. జి లు టి.వరలక్ష్మి,కె. మునిరెడ్డి, టి ఎస్ ఎన్. రెడ్డి,కొయ్యన కుమారి, హోమ్ క్లబ్ స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు మద్ద వికాస్, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా నీలపాల శ్రీనివాసరావు,డిసి అలై వనుం ఉపేంద్రనాథ్, కాకరపల్లి శ్రీనివాస్, భద్రం ఇతర క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండపల్లి బొమ్మల కళాకారులకు మెరుగైన అవకాశాలు

## – జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ






**ఇబ్రహీంపట్నం,మార్చి 17 (వార్తాప్రభ) :** కొండపల్లి హస్త కళాకారులకు మెరుగైన అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. కొండపల్లి ఖిల్లా రోడ్డులోని ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబుతో కలిసి కలెక్టర్ సోమవారం పరిశీలించారు. కళాకారులు తయారు చేస్తున్న బొమ్మల నాణ్యత, పనితీరు, ఎక్స్ పీరియన్స్ సెంటర్ లో జరుగుతున్న కార్యక్రమాల అమలు విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆర్టిఐహెచ్ ఆధ్వర్యంలో కళాకారులు చేస్తున్న కొండపల్లి బొమ్మల తయారీ విధానాన్ని కలెక్టర్ దగ్గరగా పరిశీలించారు. ఎక్స్ పీరియన్స్ సెంటర్ లో జరుగుతున్న కార్యక్రమాలను మున్సిపల్ చైర్మన్ చిట్టిబాబు కలెక్టర్ కు వివరించారు. కార్యక్రమంలో అధికారులు, కళాకారులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఆర్డిఓ పోసి బాబును కలిసిన డీలర్లు



**విస్సన్నపేట,మార్చి 17 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని రేషన్ డీలర్లు ఆర్డిఓ పోసి బాబుని మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో రేషన్ షాపులకు 17, 33, 34 షాపులకు సంబంధించి 20 24 సంవత్సరం నుండి ఇప్పటివరకు తిరువూరు సివిల్ సప్లై గోడౌన్ నుండి సరుకు సరఫరా అవుతుందని వాటిని మార్పు చేసి మండలంలో అన్ని రేషన్ షాపులకు విస్సన్నపేట సివిల్ సప్లై గోడౌన్ నుండి సరఫరా ఏ విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. డీలర్ల సంఘం అధ్యక్షులు ఎం నాగేశ్వరరావు కార్యదర్శి సిహెచ్ జమలయ్య లతో పాటు పలు గ్రామాల డీలర్లు పాల్గొన్నారు

# ఔషధ మొక్కల సాగులో ఏపీ ముందంజ

## -ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నకు కేంద్రం వెల్లడి



**కాకినాడ,మార్చి 17 (వార్తాప్రభ) :** రాజ్యసభలో సభ్యుడు సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాపరావు జాదవ్ సమాధానం ఇస్తూ, ఆంధ్రప్రదేశ్ ఔషధ, సుగంధ మొక్కల సాగులో దేశవ్యాప్తంగా ముందంజలో నిలిచినట్లుతెలిపారు. జాతీయ ఆయుష్ మిషన్, రాష్ట్ర ఔషధ మొక్కల బోర్డు ఆధ్వర్యంలో రాష్ట్రం గణనీయ పురోగతి సాధించిందని తెలిపారు. 2025--26 ఆర్థిక సంవత్సరంలో 15,682 హెక్టార్లలో సాగు జరగగా, 1,51,000 క్వింటాళ్ల ఉత్పత్తి నమోదై, రూ.312.79 కోట్ల విలువ సాధించబ డిందని వెల్లడించారు.నన్నారి, సింధూర,అశ్వగంధ, ఘృతకుమారి, పిప్పలి, తులసి వంటి పంటలు ప్రధానంగా సాగవుతున్నాయని మంత్రి తెలిపారు.అలాగే, 2015--2020 మధ్య 9,785 మంది రైతులు సబ్సిడీలు మరియు పంట అనంతర మౌలిక సదుపాయాల ద్వారా లబ్ధి పొందారని, 12 పోస్టు-హార్వెస్టు మేనేజ్‌మెంట్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఔషధ మొక్కల ఎగుమతులు 2020--21లో ?2,796 కోట్ల నుంచి 2024--25లో ?4,508 కోట్లకు పెరిగినట్లు కేంద్రం తెలిపింది. రైతుల ఆదాయం పెంపు లక్ష్యంగా నాణ్యమైన నాట్లు అందించడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# షాహి మసీద్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల



**గుడివాడ,మార్చి 17 (వార్తాప్రభ) :** సమైక్యత, సేవా భావానికి ప్రతీకగా అందరు కలసి ఇఫ్తార్ విందులలో పాల్గొనడం అభినందనీయమాని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక 17వ వార్డులోని మసీదులో సోమవారం రాత్రి మసీద్‌లో జరిగిన ఇఫ్తార్ విందును రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము. ప్రారంభించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింలు చేసే ఉపవాస దీక్షలు వారి భక్తి భావానికి నిదర్శనమన్నారు. గుడివాడలో పురాతనమైన షాహి మసీదులో జరుగుతున్న వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణా, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు,వాసే మురళి, నాయకులు పిన్నమనేని బాబ్జి, లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, కడియాల గణేష్, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, షేక్ జానీ, షేక్ సర్కార్, షేక్ ఇబ్రహీం, మహమ్మద్ రఫీ, సయ్యద్ జబీన్, మరీదు రోహిణి, మైనార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.





# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 332 | ది. 18-3-2026 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 332 | Date : 18-3-2026 | Wednesday | Pages : 8 | Rs.1/- |


## ప్రభుత్వ రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారం -2026కు గద్వాల సోమన్న ఎంపిక



**కర్నూలు,మార్చి 17 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని జడ్పీహెచ్ స్కూల్ నాగలదిన్నెలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న బాలబంధు గద్వాల సోమన్న రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతిష్ఠాత్మక ఉగాది పురస్కారం -2026కు ఎంపిక అయ్యారు. ఈ నెల 19వ తేదిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చేతులు మీదుగా ఉగాది సందర్భంగా తుమ్మల కళా క్షేత్రం విజయవాడలో ఈ ఉగాది పురస్కారం అందుకోనున్నారు. రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారానికి ఎంపికైన బహు గ్రంథకర్త గద్వాల సోమన్నను ప్రధానోపాధ్యాయులు అద్దేపల్లి జాన్సన్,తోటి ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

# ఏపీకి అదనంగా 24 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ

- పైప్డ్ గ్యాస్ నెట్వర్క్ పెంచేలా కార్యాచరణ
- రాష్ట్రంలో గ్యాస్ సరఫరాపై ఆర్టీజీఎస్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష




**అమరావతి, మార్చి 17 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం 15 రోజులకు సరిపడా ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నాయని.. ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో 14 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ స్టాక్ ఉంటే.. అదనంగా మరో 24 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ విశాఖలో అందుబాటులోకి వచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఎల్పీజీ నిల్వలు, సరఫరా, సిలెండర్ల పంపిణీ, పైప్డ్ గ్యాస్ నెట్వర్క్ సహా వివిధ అంశాలపై సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఏపీలో ఎల్పీజీ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులూ లేవని సీఎం స్పష్టం చేశారు. ఈకేవైసీ, ఓటీపీల సాయంతో గ్యాస్ సిలెండర్లను బ్లాక్ మార్కెట్ కు తరలిపోకుండా చూడాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా పంపిణీ జరిగేలా చూడాలని ఆదేశించారు. గ్యాస్ కంపెనీలు స్వల్ప కాలికంగా ఉత్పత్తి పెంచటంతో పాటు పంపిణీ కూడా మెరుగ్గా ఉండేలా చూడాలన్నారు. ప్రత్యేకించి గ్యాస్ సిలెండర్ల డెలివరీ సమయాన్ని 1.5 రోజులకు కుదించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆస్పత్రులు, హాస్టళ్లు, దేవాలయాలకు ఎలాంటి కొరతా లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ప్రజలకు తక్షణం అందుబాటులోకి వచ్చే ప్రత్యామ్నాయాలపైనా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇండక్షన్ స్టవ్ ల స్టాక్స్ లభ్యతను కూడా తెలుసుకోవాలని సూచించారు.

**పైప్డ్ గ్యాస్ నెట్వర్క్ విస్తృతికి చర్యలు..** ఎల్పీజీకి ప్రత్యామ్నాయంగా పైప్డ్ గ్యాస్ కనెక్షన్లు, నెట్వర్క్ పెంపు పైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ మరింతగా విస్తరించే అంశంపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఏపీలో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును పైప్డ్ నెట్వర్క్ ద్వారా ప్రజలకు సరఫరా చేసే అంశంపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్, పైప్డ్ నేచురల్ గ్యాస్ వినియోగాన్ని గరిష్టంగా పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గతంలో ఎల్ఎన్ జీని ఏపీకి కేటాయించేలా చేసుకుని 2 సీజన్లలో పైప్ ద్వారా కొండపల్లి వరకూ తీసుకు రాగలిగామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఎనర్జీ ట్రాన్సిషన్ జరిగేలా వ్యయం తక్కువ అయ్యే ఇంధనాన్ని వినియోగదారులకు అందించాల్సి ఉందని స్పష్టం చేశారు. పైప్డ్ గ్యాస్ సరఫరాకు సంబంధించి తక్షణం చేయగలమన్న అంశంపై యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సీఎం సూచించారు. ప్రస్తుతం సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ ద్వారా ఏజీ అండ్ పీ, భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్, జీజీపీఎల్, ఐఓసీఎల్, మేఘా గ్యాస్ లు సహజ వాయువును సరఫరా చేస్తున్నాయని అధికారులు వివరించారు. 198 సీఎన్జీ స్టేషన్ల ద్వారా ఈ సరఫరా జరుగుతోందని తెలిపారు. 1.68 లక్షల డొమెస్టిక్ కనెక్షన్లు ఇచ్చేలా మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలియచేశారు. దీనిపై స్పందించిన సీఎం సీఎన్జీ, పీఎన్జీ నెట్వర్క్ ను మరింత విస్తృతం చేయాలని దిశానిర్దేశం చేశారు. అమరావతితో పాటు పట్టణ ప్రాంతాల్లో పైప్డ్ గ్యాస్ నెట్వర్క్ పెంచుకునే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. మౌలిక సదుపాయాల ను పెంచేందుకు వీలుగా పెట్రోలియం కంపెనీలు కూడా సహకరించేలా కేంద్రంతో సంప్రదింపులు చేయాలన్నారు.

**త్వరలో ఏపీ వన్ యాప్ ద్వారా సేవలు..** ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై వాహనదారులను సెన్సిటైజ్ చేయాలని సీఎం సూచించారు. సిటిజన్ సేఫ్టీ అవేర్‌నెస్ కింద వారికి సంక్షిప్త సమాచారాన్ని పంపించాలని అన్నారు. విద్యుత్ బిల్లుల చెల్లింపు లింక్ ను యాప్ ద్వారా లేదా వాట్సప్ గవర్నెన్సు ద్వారా వినియోగదారులు చెల్లించేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. దీనికి సంబంధించి రూపొందిస్తున్న ఏపీ వన్ యాప్ ను త్వరితగతిన అందుబాటులోకి తేవాలన్నారు. డేటా లేక్, అవేర్ ను ప్రభుత్వ శాఖలు ఏమేరకు వినియోగించుకున్నది గుర్తించాలని సీఎం సూచించారు. వేసవిలో అవేర్ ద్వారా సమాచారం తీసుకుని తాగునీరు, హీట్ వేవ్స్, పశుగ్రాసం సహా వివిధ అంశాలపై ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

# భోజనం ఎలా ఉంది? క్వాలిటీ గా ఉందా?

- ఇలా జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది...మీరు బాగా చదవండి
- మైలవరం ఎంపీపీ పాఠశాలలో నారా లోకేష్ ఆకస్మిక తనిఖీ
- పిల్లల వద్ద ప్లేట్ తీసుకొని భోజనం చేసిన మంత్రి లోకేష్
- ప్లేట్ కడిగి ఆ ప్లేట్ విద్యార్థినికి ఇచ్చిన లోకేష్
- స్థానిక టీడీపీ నాయకులతో మాట్లాడిన మంత్రి లోకేష్







అంగన్వాడీ ప్రీ ప్రైమరీ స్కూల్



**మైలవరం,మార్చి 17 (వార్తాప్రభ) :** భోజనం ఎలా ఉంది? క్వాలిటీ గా ఉందా? ఇలా జరగకుండా చూడాల్సిన బాధ్యత నాపై ఉంది మీరు బాగా చదువుకోండి అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు సూచించారు.ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణం లోని తారకరామ నగర్(దేవుని చెరువు)లోని ఆంధ్రప్రదేశ్ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను నారా లోకేష్ మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ పాఠశాలలో మధ్యాహ్న భోజనం బాగోలేదని సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారులు పాఠశాలను సందర్శించి ఎంక్వయిరీ చేపట్టి తక్షణమే వంట ఏజెన్సీని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడి ని సస్పెండ్ చస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ వి నేపద్యంలో మంత్రి నారా లోకేష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అరే చిన్న... ప్లేట్ ఇవ్వు అని ప్లేట్ తీసుకొని భోజనం వడ్డిస్తున్న వంట మనిషి దగ్గరికి వెళ్లి తానే స్వయంగా ప్లేట్లో భోజనం పెట్టుకుని భోజనం నాణ్యతను పరిశీలిం చారు. మంత్రి లోకేష్ భోజనం చేస్తూ పిల్లలతో ముచ్చటించారు. మీకు ఫేవరెట్ సబ్జెక్టు ఏమిటి? అని విద్యార్థులను అడిగారు.అందుకు విద్యార్థు లు ఇంగ్లీష్ అని కొంతమంది, తెలుగు అని మరి కొంతమంది సమాధానం చెప్పారు.మరి మాథ్స్(గణితం ), సైన్స్ అంటే ఎవరికి ఇష్టం లేదా? అని అడిగారు. అందుకు విద్యార్థులు ఇష్టమే అని అన్నారు. భోజనం ఎలా ఉంది, క్వాలిటీ బాగుందా? అని విద్యార్థులను అడిగారు. మీ నుంచి అభిప్రాయం ఎలా తెలుసు కోవాలి.భోజనం బాగోకపోతే అమ్మా నాన్నకు చెబుతారా? నేను అమ్మా నాన్నకు ఫోన్ చేసి అడిగి తెలుసుకోవచ్చా అన్నారు. మొత్తం వివరాలు కనుక్కుంటానని ఇంకోసారి ఇలా జరగకుండా చూడాల్సిన బాధ్యత నాపై ఉందని, మీరు మాత్రం బాగా చదువుతారు కదా...! అని అన్నారు.భోజనం చేసిన తర్వాత మంత్రి లోకేష్ స్వయంగా ప్లేట్ కడిగి ఆ ప్లేట్ ను విద్యార్థినికి అందజేశారు.ఇటీవల మధ్యాహ్న భోజనం సరిగా లేదంటూ ఆహారాన్ని విద్యార్థులు డస్ట్ బిన్ లో పడేసిన ఘటనపై సిబ్బందిని ఆరా తీశారు. భోజనం సిద్ధమయ్యాక ప్రతిరోజూ ఒక ఉపాధ్యాయుడు నాణ్యత పరిశీలిస్తున్నారా అని వాకబు చేశారు.విద్యార్థులకు ఏమైనా సమస్య లు ఉన్నాయా అని ప్రశ్నించారు.

**తప్పు పునరావృతం కాకూడదు :** ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మీపై పవిత్ర బాధ్యత ఉంది. చిన్న సమస్య ఉన్నా తెలుసుకోవాలి, పరిష్కరించాలి. తప్పు పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవని, నిర్లక్ష్యంగా ఎవరూ వ్యవహరించవద్దని మంత్రి హెచ్చరించారు. భోజనం నాణ్యతపై ప్రతివారం తల్లిదండ్రులకు ఫోన్ చేయాలని, ఐవీఆర్ఎస్ ద్వారా వారి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ఆదేశించారు.పాఠశాలలో విద్యాబోధన తీరు, పాఠశాల పరిసరాలు, రికార్డులను పరిశీలించా రు.ప్రతి పాఠశాల తనకు ముఖ్యమేనని, అడ్మిషన్ల పెంపుతో పాటు విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల మెరుగుకు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పాఠశాలలో ఉన్న అంగన్ వాడీ కేంద్రాన్ని మంత్రి సందర్శించారు.విద్యార్థులకు అందుతున్న ఆహారాన్ని, అంగన్ వాడీ కేంద్రం పరిశుభ్రతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం మంత్రి స్థానిక టిడిపి నాయకులతో మాట్లాడారు.

# ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం - మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**మంగళగిరి,మార్చి 17 (వార్తాప్రభ) :** వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకుని పని చేయాలని సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు, ఎస్సీఆర్పి మరియు ఎన్ఆర్ఐ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి మండలి నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ల మంత్రి నారా లోకేష్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించిన 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం చేరుకోవడంలో ఏపీఈడీబీ పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ పెద్ద లక్ష్యం విజయవంతంగా పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులందరిపై ఉందని ఆయన గుర్తు చేశారు. మంత్రి నారా లోకేష్ డైనమిక్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ పెట్టుబడులకు అత్యుత్తమ చిరునామాగా మార్చే ప్రక్రియలో భాగస్వామ్యం కావడం గర్వకారణంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాల కల్పనకు అపారమైన అవకాశాలు ఉన్నాయి.. మనం ఇచ్చిన హామీ మేరకు రాబోయే ఐదేళ్లలో లక్ష్యాన్ని చేరుకోవడమే కాకుండా, ఆ తర్వాతి కాలంలో అంతకు మించిన విజయాలను నమోదు చేయాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ లక్ష్య సాధన కోసం జిల్లాల కలెక్టర్లతో పాటు అన్ని శాఖలను సమన్వయం చేసుకోవాలన్నారు. కింది స్థాయిలో ఎమ్మెస్ ఎం ఇ గురించి అవగాహన కల్పించాలని... ఇందుకోసం కలెక్టర్లతో పాటు అన్ని శాఖల సహకారం తీసుకుని ఎమ్మెస్ ఎం ఇని పటిష్టం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెట్టుబడులకు కావాల్సిన సంపూర్ణ సహకారం అందిస్తోందని.. ఇది గుర్తించే ప్రపంచ వ్యాప్తంగా ఆంధ్రాలో పెట్టుబడులు పెట్టేందుకు ఎంతోమంది ఆసక్తి చూపిస్తున్నారని మంత్రి చెప్పారు. ఇది మనమందరం గర్వించాల్సిన విషయం అని మంత్రి శ్రీనివాస్ తెలిపారు. ఈ విషయంలో కష్టపడుతోన్న సంబంధిత శాఖాధికారులను కూడా మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో టి. కృష్ణబాబు, యువరాజ్, గుంటూరు కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. గర్వకారణంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాల కల్పనకు అపారమైన అవకాశాలు ఉన్నాయి.. మనం ఇచ్చిన హామీ మేరకు రాబోయే ఐదేళ్లలో లక్ష్యాన్ని చేరుకోవడమే కాకుండా, ఆ తర్వాతి కాలంలో అంతకు మించిన విజయాలను నమోదు చేయాలని మంత్రి ఆకాంక్షించారు.

# దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం మరో కానుక

- రేపు 'దివ్యాంగ శక్తి' పథకం ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- ప్రతీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేల చేతుల మీదుగా పథకానికి శ్రీకారం

**అమరావతి, మార్చి 17 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఉగాది కానుక ప్రకటించింది. ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలోని దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేలా 'దివ్యాంగ శక్తి' పథకాన్ని తీసుకొచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పథకానికి బుధవారం అమరావతిలో శ్రీకారం చుడతారు. అలాగే ప్రతీ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే దివ్యాంగ శక్తిని ప్రారంభించనున్నారు. ఈ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుందని మరోసారి నిరూపించింది. గతేడాది డిసెంబర్ 3న నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని మాటిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఈరోజు ఆ మాట నిలబెట్టుకున్నారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయం - గడ్డమణుగు
## జి.కొండూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

### టెండరు ప్రకటన

**తేది. 18-03-2026**

ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, గడ్డమణుగు గ్రామ పంచాయితీ నందు ఈ దిగువ నుదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను (2026-2027 ఆర్థిక సంవత్సరంనకు) అనగా ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు షెడ్యూల్‌లో చూపించిన ప్రకారం పనులు చేయుటకు గాను ది. 26-03-2026 వ తేది ఉదయం 11.00 గంటలకు సీల్డు టెండర్లు సదరు గ్రామ పంచాయితీ కార్యాలయములో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారు స్వీకరించబడును. టెండర్ దాఖలు చేయువారు నిర్ణీత టెండర్లు రుసుము చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. అదే రోజు మధ్యాహ్నం 2.00 గంటలకు అప్పటికి హాజరైన టెండర్ దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్ షరతులు, ఇతర వివరాలకు పంచాయితీ కార్యాలయం పనిచేయు వేళల యందు పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకోవచ్చును.

| వ. సంఖ్య | పని పేరు | కాలము | టెండరు ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుధ్య నిర్వహణ - 2 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ. 2x500/- = 1500/- |
| 2) | మంచినీటి సరఫరా - 1 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ. 1x500/- = 500/- |
| 3) | వీధి దీపముల రిపేరు - 2 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ. 2x500/- = 1000/- |

**గమనిక :**
1. గతంలో పని చేసిన వారికి ముందుగా ప్రాధాన్యం ఇవ్వబడును.
2. గ్రామ పంచాయితీ నిధులు నిల్వలను బట్టి పేమెంట్ చేయబడును.

**సం/- ప్రత్తిపాటి రవీంద్ర కుమార్**
సర్పంచ్
గ్రామ పంచాయతీ, గడ్డమణుగు
జి.కొండూరు మండలం.

**సం/- కొమరగిరి పులి గంగాధరరావు**
కార్యదర్శి
గ్రామ పంచాయతీ, గడ్డమణుగు
జి.కొండూరు మండలం.

## గ్రామ పంచాయితీ కార్యాలయం - కుంటముక్కల
## జి.కొండూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

### టెండరు ప్రకటన

**తేది. 18.03.2026**

ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, కుంటముక్కల గ్రామ పంచాయితీ నందు ఈ దిగువ నుదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు అనగా ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది. 26-03-2026 మధ్యాహ్నం 12.30 గంటల వరకు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయము పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ. సంఖ్య | పని పేరు | కాలము | టెండరు ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుధ్య పనులు - 2 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 2x500/- |
| 2) | ట్యాంకు ఆపరేటర్ - 2 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 2x500/- |
| 3) | వీధి దీపముల రిపేరు (ఎలక్ట్రీషియన్) - 01 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 1x500/- |

నోట్ :-
1. గతంలో గ్రామ పంచాయితీలో పని చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడును.
2. పంచాయితీ నిధులు నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

**సం/- వంగూరి కుమారి**
సర్పంచ్
గ్రామ పంచాయతీ, కుంటముక్కల
జి.కొండూరు మండలం.

**సం/- కొమరగిరి పులి గంగాధరరావు**
కార్యదర్శి
గ్రామ పంచాయతీ, కుంటముక్కల
జి.కొండూరు మండలం.

## గ్రామ పంచాయితీ కార్యాలయం - కోడూరు
## జి.కొండూరు మండలం

### టెండరు ప్రకటన

**తేది. 18.03.2026.**

కృష్ణాజిల్లా, జి.కొండూరు మండలం, కోడూరు గ్రామ పంచాయితీకి చెందిన 2026-27 సంవత్సరమునకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై రోజు వారి వేతనమునకు పనిచేయుటకు ఈ దిగువ షెడ్యూలు దాఖలు టెండర్లు ది.26-03-2026 మధ్యాహ్నం గం.3.00ల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. ఆసక్తి గలవారు నిర్ణీత ధరావత్తు చెల్లించి టెండర్లలో పాల్గొనవచ్చును. ఆఫీసు పనిచేయు వేళ యందు ఒక రోజు మాత్రం టెండరు షెడ్యూలు రూ.100/- చెల్లించి పొందవచ్చును. ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు తీసుకొనవచ్చును.

| వ.నెం | పని పేరు | సంఖ్య | కాల పరిమితి | ఒక్కొంటికి ధరావత్తు రూ. |
|---|---|---|---|---|
| 1) | స్వీపర్ | 1 | ది.01-04-2026 నుండి ది.31-03-2027 | 1x500 |
| 2) | మంచినీటి సరఫరా పనులు | 3 | ది.01-04-2026 నుండి ది.31-03-2027 | 3x500 |
| 3) | వీధి దీపాలు రిపేర్లు | 1 | ది.01-04-2026 నుండి ది.31-03-2027 | 1x500 |

నోట్ :-
1. గతంలో గ్రామ పంచాయితీలో పని చేసిన వారికి ప్రాధాన్యత కల్పించబడును.
2. పంచాయితీ నిధులు లభ్యత బట్టి వేతనం చెల్లించబడును.
3. వీది దీపములు రిపేర్లు పనులు యందు అనుభవము కలిగిఉండవలెను
4. ఎటువంటి పరిస్థితిలో అయిన టెండర్లు వాయిదా వేసే అధికారము కార్యదర్శికి కలదు.

**సం/- వంగూరి ప్రసాద్**
సర్పంచ్, కోడూరు

**సం/- కొమరగిరి పులి గంగాధరరావు**
పంచాయతీ కార్యదర్శి, కోడూరు

## సిఎస్ తో భేటీ అయిన తెలంగాణ, ఆంధ్రా సబ్ ఏరియా మేజర్ జనరల్ అజయ్ మిశ్రా



**అమరావతి,మార్చి 17 (వార్తాప్రభ) :** తెలంగాణ ఆంధ్రా సబ్ ఏరియా మేజర్ జనరల్ అజయ్ మిశ్రా నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంగళ వారం ఎపి సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సి.సాయి ప్రసాద్ తో మర్యాద పూర్వకంగా భేటి అయింది. ఈసందర్భంగా రాష్ట్రంలో ఆర్మీ సంబంధిత యూనిట్లు ఇతర అంశాలకు సంబంధించి భూములు కేటాయింపు తదితర అంశాలపై వారు సిఎస్ తో చర్చిం చారు. ఈకార్యక్రమంలో కల్నల్ సురేశ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## డాక్యుమెంట్స్ పోయినవి

యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, పటమటకు చెందిన చలాది వెంకట రత్తయ్య గారి కుమారుడు చలాది సాంబశివరావు ఇంటి వద్ద నుండి ఒరిజనల్ డాక్యుమెంట్ తీసుకుని కంకిపాడు సబ్ రిజిస్ట్రారు కార్యాలయము దగ్గర ఉన్న ఫోటోస్టాట్ షాపు వద్ద డాక్యుమెంట్ నెం. 4422/2002రు గల ఒరిజనల్ దస్తావేజు జిరాక్స్ తీసుకుని సబ్ రిజిస్ట్రారు కార్యాలయముకు వెళ్ళి చూడగా నా కవర్ లో పెట్టిన సదరు ఒరిజనల్ దస్తావేజు కనిపించలేదు. సదరు దస్తావేజు ఎవరికైనా కనిపించిన యెడల నెం. **9963755707**రుకు ఫోన్ చేసి తెలుపగలరు.

# ఎడిటోరియల్

## ఫ్రెండ్లీ లోకేష్ : మిత్రుల మనసు గెలుచుకుంటున్నారు !

దేశంలో ఎక్కడా లేని ఐక్యత ఏపీలో కనిపిస్తోంది. ఒక రాజకీయ పార్టీతో మరో పార్టీకి ఏదో విషయంలో ఎపుడూ భేదాలు వస్తూనే ఉంటాయి. అది సహజం కూడా. నిజానికి చూస్తే ఒకే పార్టీలో వర్గ పోరు అభిప్రాయ భేదాలు వస్తున్న కాలమిది. అంతే కాదు అసంతృప్తి సెగలు చెలరేగి మీడియాకు ఎక్కుతున్న పరిస్థితులు ఉన్నాయి. అయితే ఏపీలో మాత్రం ఒక కొత్త సన్నివేశం రాజకీయంగా ఆవిష్కృతం అవుతోంది. అదే టీడీపీ నాయకత్వంలోని కూటమిలో అరుదైన ఐక్యత. టీడీపీ జనసేన బీజేపీ ఇలా మూడు పార్టీలు ఉన్నా కూడా అంతా కలసి ఒకే మాట ఒకే బాటగా ఉండడం విశేష పరిణామం అని అంటున్నారు. ఇక నారా లోకేష్ టీడీపీకి ఎటూ తిరుగులేని నాయకుడు. ఆయనకు చంద్రబాబు వారసుడిగా 2017 నుంచే గుర్తింపు ఉంది. ఇక 2019 నుంచి 2024 మధ్యలో లోకేష్ తన నాయకత్వాన్ని పదిలపరచుకున్నారు. యువ గళం పాదయాత్ర ద్వారా జనాలకు చేరువ అయ్యారు. అలాగే పార్టీ జనాలకు కూడా మరింత చేరువ అయ్యారు. 2024లో ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లోకేష్ మరింతగా ఫోకస్ అవుతూ వస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో సారధిగా చంద్రబాబు ఉన్నా లోకేష్ ప్రాముఖ్యత కూడా ఎవరూ విస్మరించలేనిదిగా ఉంది. అంతే కాదు కూటమి మొత్తంలో 135 సీట్లు కలిగి ఉన్న టీడీపీ పెద్దన్న పాత్రలో ఉంది. సహజంగానే ఆ పార్టీ మాటే చెల్లాలి. కానీ కూటమి ధర్మాన్ని టీడీపీ కూడా అనుసరిస్తూ మిత్రులను దగ్గర చేసుకుంటోంది. ఆ విషయంలో చంద్రబాబు అడుగు జాడలలో నారా లోకేష్ కూడా నడుస్తూ కూటమి పార్టీలతో ఫ్రెండ్లీగా ఉంటూ వస్తున్నారు. ఇక లోకేష్ తమ ప్రభుత్వంలో ఏ సమస్య ఏర్పడినా వెంటనే పాజిటివ్ గా స్పందిస్తున్నారు. ఎక్కడైనా చిన్నపాటి తప్పులు జరిగితే భేషజాలకు పోకుండా వెంటనే సరిదిద్దు కుంటున్నారు. ఇక మీడియాలో ఏ విషయం మీద అయినా సమస్యలు కనిపించినా వెంటనే లోకేష్ రియాక్ట్ కావడం కనిపిస్తోంది. లేటెస్ట్ గా మధ్యాహ్న భోజనం అంశం మీద ఒక వీడియో లో విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో అది తన దృష్టికి వచ్చిన వెంటనే లోకేష్ ఎంతో పాజిటివ్ గా స్పందించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. అంతే కాదు ఆ సమస్యలను పరిష్కరించేందుకు ఆయన చాలా చొరవ చూపించారు. అలాగే ఒక జిల్లాలో మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేదని విద్యార్థులు వాటిని వాడకుండా పారబోస్తున్న వీడియో కూడా వైరల్ అయింది. దాని మీద అయితే లోకేష్ క్షమాపణలు చెప్పడమే కాదు మంచి ఆహారం పిల్లలకు అందించకపోవడం తన పొరపాటుగానే అంగీకరించారు అంటే గ్రేట్ లోకేష్ అని అంతా అంటున్నారు రాజకీయాల్లో ఇప్పటిదాకా అంతా చూస్తున్నారు కానీ ఒక మంత్రి ఇలా బాహాటంగా తన తప్పు ఒప్పుకుని సారీ చెప్పడం అన్నది ఎక్కడా లేదని అంతా అంటున్నారు. సరిగ్గా ఇలాంటి విషయాల్లోనే కూటమి మిత్రులకు లోకేష్ నచ్చేస్తున్నారు. ఆయన తాజాగా తన శాఖకు సంబంధించి జరిగిన విషయానికి క్షమాపణ చెప్పడం జనసేన కీలక నేత నాగబాబుని సైతం ఆకట్టుకుంది. అందుకే అయాన నారా లోకేష్ నాయకత్వం తీరుని ఆయన చూపిస్తున్న మెచ్యూరిటీని అభినందించారు. మరి బీజేపీ నేతలు కూడా లోకేష్ మార్క్ పాలన తీరు పట్ల సానుకూలంగానే ఉన్నారు. ఇలా మిత్రులకు సైతం మరింత దగ్గర అవుతున్న లోకేష్ అందరికీ ఆమోదయోగ్య నేతగా మారుతున్నారని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయనని మంచి స్థానంలో చూడాలని ఆశిస్తున్న తమ్ముళ్ల కోరిక తీరే రోజు అయితే ఎపుడు ఉందో ఎవరికీ తెలియదు కానీ దూరంలో అయితే లేదని అంతా అంటున్నారు.

## ఆత్మనిర్భర్త మిషన్ ద్వారా పప్పుధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించడమే లక్ష్యం

**విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర సహాయ మంత్రి భగీరథ్ చౌదరి సమాధానం**



**విజయవాడ పశ్చిమ మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశంలో పప్పుధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరి తెలిపారు. ఈ లక్ష్య సాధన కోసమే కేంద్ర ప్రభుత్వం 2025 అక్టోబర్ 1వ తేదిన పప్పు దినుసులలో ఆత్మనిర్భర్త మిషన్ అనే కేంద్ర ప్రాయోజిత పథకాన్ని ప్రవేశ పెట్టినట్లు మంత్రి వివరించారు. పప్పు దినుసులలో ఆత్మనిర్భర్త మిషన్ కింద పప్పుధాన్యాల సేకరణ కోసం వార్షిక లక్ష్యాలు, పప్పు ధాన్యాల సేకరణ , ఆంధ్రప్రదేశ్ కోసం జిల్లాలలో సేకరించిన పప్పుల మొత్తానికి సంబంధించిన వివరాలు కోరుతూ విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మంగళవారం లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు.కేంద్ర క్యాబినెట్ 2025-26 నుంచి 2030-31 మధ్య ఆరు సంవత్సరాల కాలంలో రూ.11,440 కోట్లతో దేశీయంగా ఉత్పత్తిని పెంచడం, పప్పుధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడంతో పాటుగా రైతులకు లాభదాయకమైన ధరలను నిర్ధారించడానికి, రాష్ట్రాలు చేసిన అభ్యర్థనల ఆధారంగా ధర మద్దతు పథకం (ప్రైస్ సపోర్టు స్కీం) నిబంధనల ప్రకారం, నేషనల్ అగ్రికల్చర్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎనఏఎఫఏడి), నేషనల్ కోఆపరేటివ్ కన్జూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌సీసీఎఫ్) ద్వారా నమోదిత , ఇష్టపడే రైతులందరి నుండి పప్పు దినుసుల సేకరణకు ఆత్మనిర్భర్త మిషన్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని మంత్రి భగీరథ్ చౌదరి తెలిపారు.2025-26లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 101172 మెట్రిక్ టన్నుల మేర పప్పు ధాన్యాల ఉత్పత్తి జరిగిందన్నారు. అదే విధంగా గుజరాత్‌లో 88319 మెట్రిక్ టన్నులు, కర్నాటకలో 60508 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్రలో 118826 మెట్రిక్ టన్నులు, రాజస్థాన్‌లో అత్యధికంగా 163311 మెట్రిక్ టన్నులు , తెలంగాణాలో 2549 మెట్రిక్ టన్నులు, ఉత్తర ప్రదేశ్‌లో 68105 మెట్రిక్ టన్నుల మేర పప్పుధాన్యాల ఉత్పత్తి జరిగిందని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్‌లో అత్యధికంగా 21575 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరగ్గా తరువాత స్థానంలో కర్నూల్ జిల్లా 19449 మెట్రిక్ టన్నులతో రెండో స్థానంలోనూ, 13837 మెట్రిక్ టన్నుల మేర ఉత్పత్తితో ప్రకాశం జిల్లా మూడో స్థానంలోనూ ఉన్నాయని, మొత్తంగా అన్ని జిల్లాల్లో కలిపి 1,01,172 మెట్రిక్ టన్నుల మేర పప్పుదినుసుల ఉత్పత్తి జరిగినట్లు వివరించారు. మిషన్ పప్పు దినుసుల ఉత్పాదకతను పెంపొందించడానికి వాతావరణాన్ని తట్టుకునే విత్తన రకాల ఉత్పత్తిని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ఈ విత్తన రకాలు ఫ్రంట్‌లైన్ ప్రదర్శనల ద్వారా రైతులకు లభ్యమయ్యేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. పప్పుధాన్యల ఉత్పత్తిని పెంచడానికి రైతులకు ప్రత్యేక శిక్షణలు ఆత్మనర్భర్త మిషన్ ద్వారా ఇవ్వడమే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రైతులకు ఆర్థిక సహాయం సైతం అందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్....
# రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధికారిక ఇఫ్తార్

**రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి మైనారిటీ.. బాజీ బాబా**



**విజయవాడ పశ్చిమ మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 55వ డివిజన్ లో జరిగిన పత్రికా ప్రకటనలో బాజీ బాబా మాట్లాడుతూ.బుధవారం 18 3 .2026 సాయంత్రం 5. గంటలకు బందర్ రోడ్ లో గల వైవి రావు హాస్పటల్ రోడ్డు ఎస్ ఎస్ కళ్యాణ మండపం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇఫ్తార్ ఏర్పాటు చేసినది.ఈకార్యక్రమంలో.రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుమాజీముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నియోజకవర్గాల సంయనకర్తలు అందరూ పాల్గొంటారని వెల్లడించారు. పవిత్రరంజాన్ ఉపవాసదీక్షవిరమణరాష్ట్రజిల్లాలోనియోజకవర్గాలలోఉన్న మసీదులు కమిటీల వారికి మౌలానాలకి ఇమామ్లకి మరియు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులకు కార్యకర్తలకు అందరికీ .. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ప్రతి ఒక్కరిని ఆహ్వానించి అందరం ఒక్కటని, అందరం సోదర భావంతో మెలగాలనే ఆలోచనతోనే ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు.సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అందువల్ల మైనార్టీ సోదరులు ఈ మాసాన్ని ఎంతో పవిత్రంగాభావిస్తారన్నారు.అలాగే ముస్లిం సోదరులందరూ ఎంతో నిష్టగా ఉపవాసం ఉండి ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ అల్లామన్ననలు పొందాలన్నారు. ప్రతి ఒక్కరూ పవిత్ర రంజాన్ మాసంలో రంజాన్ పవిత్రతను గుర్తించి అల్లా అనుసరించిన మార్గంలో నడవాలన్నారు.

# చిన్నారి ప్రాణం కోసం ఆపన్నహస్తం






**విజయవాడ పశ్చిమ, మార్చి 17:(వార్తా ప్రభ ప్రతినిధి)**అరుదైన నాడీమండల వ్యవస్థ వ్యాధితో బాధపడుతూ ప్రాణాలతో పోరాడుతున్న చిన్నారి రిషి కుమార్ వైద్య ఖర్చుల నిమిత్తం సమాజంలోని ప్రతి పౌరుడూ బాధ్యత తీసుకోవటం కోసం ముందుకురావాలని కె.బి.ఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు అన్నారు. కెబిఎన్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం, రెడ్ రిబ్బన్ క్లబ్బ, వన్ ఎర్త్ వన్ లైఫ్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన 'స్వచ్ఛంద విరాళాల సేకరణ' కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. శ్రీనివాసు మాట్లాడుతూ చిన్నారి ప్రాణం కోసం ఆపన్నహస్తం అందించేందుకు తమ కళాశాల విద్యార్థులు స్వచ్ఛంగా ముందుకు వచ్చారని, వీలైనంత సహాయాన్ని విద్యార్థులు చేస్తున్నట్లు చెప్పారు. హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ సుమారు రూ.18 కోట్లు ఖర్చయ్యే వైద్యం నిమిత్తం తమ సంస్థ పక్షాన సహాయం చేస్తున్నామన్నారు. కాలేజీ ఎన్.ఎస్.ఎస్ విభాగ విద్యార్థులు కళాశాల పరిసర ప్రాంతాల్లో పర్యటించి, ప్రజలు స్వచ్ఛందంగా అందించిన విరాళాన్ని సేకరించి, రిషి కుమార్ తల్లిదండ్రులకు అందజేస్తామన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి తొలిగా తనవంతు విరాళాన్ని ఇచ్చి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ శాంతిబాబు, డి.పవన్, గౌతమీదేవి, ఎన్. సాంబశివరావు, వన్ ఎర్త్ వన్ లైఫ్ ఫౌండర్ ఏలూరి లీలాకుమారి, సభ్యులు వీరవనిత, ఎం.కమలాకర్, రిషి కుమార్ తండ్రి ముని ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# హిందీలో సులువుగా ఎక్కువ మార్కులు తెచ్చుకోవచ్చు.



**గిద్దలూరు,మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మార్కాపురం జిల్లాలోని గిద్దలూరు పట్టణానికి చెందిన హిందీ ఉపాధ్యాయులు పాఠ్య పుస్తక రచయిత, స్టేట్ రిసోర్స్ పర్సన్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ప్రకాశం జిల్లా అకాడమిక్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి. పిచ్చయ్య మాట్లాడుతూ పదవ తరగతి చదువుతూ హిందీ పరీక్ష వ్రాయనున్న విద్యార్థులకు కొన్ని మెలకువలను తెలియజేశారు. హిందీ పరీక్షలో దాదాపు ఎవరు ఫెయిల్ కారని విద్యార్థులందరూ పాస్ అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసిందని తెలిపారు. 50 మార్కులకు మల్టిపుల్ ఛాయిస్ మరియు ఒక వాక్యంలో సమాధానం వ్రాసే ప్రశ్నలు ఉంటాయని యావరేజ్ విద్యార్థు లు ప్రణాళిక బద్ధంగా కొంత అవగాహనతో నేర్చుకున్నట్లయితే ఎక్కువ మార్కులు సాధిస్తారని తెలిపారు. మొదటి విభాగంలో గద్య, పద్య, ఉపవాచకం, అపఠిత గద్య, పద్యాలతో పాటు రచయిత పరిచయాలు విష్ణు ప్రభాకర్, కాకా కాలేల్కర్, శ్రీ ప్రకాష్ ల గురించి, కవి పరిచయాలు బిహారీ, రహీమ్ ల గురించి ఇస్తారని, విద్యార్థులు వీటిని చదివి సమాధానాలు సులువుగా వ్రాయగలరన్నారు. మిగతా 50 మార్కులకు చిన్న ప్రశ్నలు, నిబంధాత్మక ప్రశ్నలు, ఉత్తరం ఉంటాయని తెలిపారు. చిన్న ప్రశ్నల విషయంలో నీతి దోహే లోని నాలుగు పద్యాల నుంచి ఒక పద్యం తప్పనిసరిగా వస్తుందని , ఈద్ గాహ్, అంత రాష్ట్రీయ స్తర్ పర్ హిందీ గద్యపాఠాల నుంచి ఒక ప్రశ్న, ధర్తి కే సవాల్ అంతరిక్ష కే జవాబు, జల్ కి జీవన్, దక్షిణ గంగా గోదావరి గద్య పఠాలనుంచి ఒక ప్రశ్న, దో కలాకార్ నుంచి ఒక ప్రశ్న తప్పక వస్తుందన్నారు. నిబంధాత్మక ప్రశ్నల విషయంలో భరస్తే బాదల్, కన్ కన్ కా అధికారి పాఠ్య సారాంశాల నుంచి ఒకటి, ఈద్ గాహ్, లోకగీత్ గద్య పాఠ్య సారాంశాల నుంచి ఒకటి, ఉత్తరాల విషయంలో ఛుట్టి పత్ర్ , మిత్ర కో పత్ర్ , పుస్తక విక్రేత నేర్చుకుంటే సరిపోతుందని, నిబంధ్ విషయంలో ప్రియ త్యోహార్, దూరదర్శన్, పర్యావరణ్ ప్రదూషన్, పుస్తకాలయ్ నేర్చుకోవాలని తెలిపారు. 15 మార్కులకు బిట్స్ కొంత అవగాహనతో సులువుగా మల్టిపుల్ ఛాయిస్ లో నుంచి గుర్తించవచ్చని తెలిపారు. నిబంధాత్మక ప్రశ్నలు వ్రాసేటప్పుడు సబ్ హెడ్డింగ్ లు పెట్టి వ్రాసినట్లయితే ఫుల్ మార్కులు వస్తాయని తెలిపారు. ప్రకాశం జిల్లాలోని విద్యార్థులు హిందీ పరీక్ష బాగా వ్రాయాలని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు.

## రంజాన్ విశిష్టతతో టీచర్స్ కు ఉగాది కానుక

**ఎన్ ఆర్ ఐ స్కూల్ ఇఫ్తార్ విందులో పాల్గొని టీచర్స్ కు చీరలు బహుకరించిన అల్తాఫ్ బాబా**



**ఇబ్రహీంపట్నం, మార్చి 17(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి పట్టణం లో ఎన్నారై విద్యాసంస్థల ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ పిల్లలకు సర్వమత సమ్మేళనం గురించి తెలిసే విధంగా... అన్ని మతాలను గౌరవించాలని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని అన్నారు. స్కూల్లో చదివే పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని అల్లాను ప్రార్థించారు. అనంతరం ఉగాది పండుగ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయురాలులకు పట్టు చీరలను బహుకరించారు అల్తాఫ్ బాబా. రంజాన్ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఎలాగైతే కొత్త బట్టలు ఇస్తామో అలాగే ఉగాది కానుగుగా సోదరిమణులుగా భావించి వీరికి చీరలు అందజేసినట్లు తెలిపారు. అనంతరం అల్తాఫ్ బాబా ను ప్రిన్సిపల్ నాగరత్న, టీచర్స్ ఆత్మీయంగా శాలువాతో సత్కరించి మెమొంటో బహుకరించారు.ఈ కార్యక్రమంలో టీచర్స్ నాగ సుధా, ఫరీదా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మ ప్రేమ శిఖరం

ఇంటిలోన దీపము
అమ్మ ఉన్న కుటుంబము
ఆమె మహా కావ్యము
అసమానం త్యాగము
అమ్మ రక్షణ కవచము
ఘనమే అనురాగము
కుటుంబంలో జనని
చూడ కల్పవృక్షము
అమ్మ ఉండే స్థలము
తలపించును స్వర్గము
లేకపోతే జగతి
అవుతుందోయ్! నరకము
అమ్మ ప్రేమ శిఖరము
దేవత ప్రతిరూపము
ఆమె ఉన్న సౌధము
మానస సరోవరము



**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు,
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

## కేఎల్ రావు పార్క్ లో ఓపెన్ ఎయిర్ థియేటర్ ప్రారంభం

**విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి**





**విజయవాడ పశ్చిమ మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 46వ డివిజన్, చిట్టినగర్ లో ఉన్న కే ఎల్ రావు పార్క్ లో ఓపెన్ ఎయిర్ థియేటర్ ని ప్రారంభించారు. విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రూ 17 లక్షల వ్యయంతో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ఓపెన్ థియేటర్ నిర్మించాలని అన్నారు. పునర్నిర్మాణం లో భాగంగా బుడమేరు వరదల వల్ల దెబ్బతిన్న ఈ ప్రాంతాన్ని, వాకింగ్ ట్రాక్‌తో కలిపి సుమారు రూ 35, లక్షల రూపాయల వ్యయంతో తిరిగి అభివృద్ధి చేశారని అన్నారు. ఆధునీకరణ పనులు ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా రాంపులు వేయడం, లైనింగ్స్ మరియు మెట్ల నిర్మాణాన్ని పూర్తి స్థాయిలో ఆధునీకరించారని అన్నారు. 2021 మార్చి 18న మేయర్‌గా బాధ్యతలు చేపట్టి, మార్చి 17, 2026 తన ఐదేళ్ల పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేశారని, అభివృద్ధిపై సంతృప్తి వ్యక్తపరుస్తూ, తన పదవీకాలం చివరి రోజున కూడా ఒక ప్రారంభోత్సవం నిర్వహించి, బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వహించినందుకు చాలా గర్వంగా మరియు ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పార్క్స్) ప్రభాకర్, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వడ్డీ పై 50% రాయితీ ప్రకటించిన ప్రభుత్వం

**ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి**
**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్ను వడ్డీ పై 50% రాయితినిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిందని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఆస్తి పన్ను బకాయిదారులందరూ ఏక మొత్తంలో ఆస్తి పన్ను మరియు వడ్డీ చెల్లించినచో, వడ్డీ పై 50 శాతం రాయితీని పొందవచ్చని అన్నారు. ఈ అవకాశం మార్చి 31, 2026 వరకు మాత్రమే అని, ప్రజలందరూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల సౌకర్యార్థం మార్చ్ 31, 2026 వరకు నగరంలోని క్యాష్ కౌంటర్లు అని ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు పనిచేయని తెలిపారు.పన్ను చెల్లింపులకు విజయవాడ నగర పరిధిలో గల అన్ని క్యాష్ కౌంటర్లలోనూ, మరియు మీ దగ్గరలోని సచివాలయాల్లోనూ, ఆన్లైన్లో (www.cdma.ap.gov.in ... www.ourvmc.org) కూడా చెల్లించవచ్చని తెలిపారు.

## నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.కి............ కేంద్ర ప్రభుత్వం వారు అంధించే ప్రతిష్టాత్మకమైన అతి ఉత్కృష్ట సేవా పథకం -2025 వరించింది.



**విజయవాడ పశ్చిమ మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పోలీసు శాఖ నందు అత్యంత ప్రతిభావంతంగా, నిష్కల్మషంగా, అంకితభావంతో, అత్యుత్తమ సేవలు అందించి, విధి నిర్వహణలో నిబద్ధత, ప్రజల భద్రత, నేర నియంత్రణ వంటి అంశాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి విశిష్టమైన సేవలు అందించిన ఉత్తమ సేవలకు గాను ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.కి కేంద్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకమైన అతి ఉత్కృష్ట సేవా పథకం -2025 ప్రకటించడం జరిగింది.

## ఘనంగా హజరత్ సయ్యద్ గాలిబ్ షహీద్ బాబా 438వ ఉరుసు మహోత్సవం

**ఇబ్రహీంపట్నం, మార్చి 15 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి ఖిల్లాపై హజరత్ సయ్యద్ గాలిబ్ షహీద్ బాబా వారి 438వ ఉరుసు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ర కొండపల్లి ముజావర్ వీధి హజరత్ సయ్యద్ గాలిబ్ షహీద్ బాబా వారి దర్గా బిల్డింగ్ నుంచి భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పురవీధుల్లో గుర్రంపై గంధం ఊరేగించి తెల్లవారుజామున 4:00 గంటలకు దర్గాకు చేరుకుంది.అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గంధం మహోత్సవం తెలిపారు. భక్తులకు గంధాన్ని పంపిణీ చేశారు. మంగళవారం సాయంత్రం హజరత్ సయ్యద్ గాలిబ్ షహీద్ బాబా దర్గా బిల్డింగ్ వద్ద భారీ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.



# వసతి గృహాల్లో మౌలిక సౌకర్యాలు వెంటనే కల్పించాలి.

**కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.**



**మచిలీపట్నం మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలోని 61 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో 10.35 కోట్ల రూపాయల వ్యయంతో మంజూరైన మౌలిక వసతుల మరమ్మతు పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాలలో మౌలిక వసతుల మరమ్మతు పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనీ 61 ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాలకు ప్రహరీ, దోమల వలలు, పైకప్పు, తలుపులు, విద్యుత్తు, మంచినీరు, రంగులు తదితర మరమ్మతు పనులు చేపట్టుటకు 10.35 కోట్ల రూపాయలను జిల్లా ఖనిజాల నిధులు (డి ఎం ఎఫ్), ప్రభుత్వ నిధులు నుండి మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 5 కోట్ల రూపాయల మేరకు ఖర్చు చేసి 46 వసతి గృహాల్లో పనులు పూర్తయ్యాయన్నారు.మిగిలిన పనులు కూడా వెంటనే పూర్తి చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.వసతి గృహాల్లో ఎట్టి పరిస్థితిలోనూ మంచినీరు ఆహారం కలుషితం కాకుండా శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు.ఏ విద్యార్థికైనా చిన్నబి చిన్న ఆరోగ్య సమస్య వచ్చిన వెంటనే స్పందించి తగిన ఆరోగ్య చికిత్సలు చేయించాలన్నారు. వసతి గృహాలకు ఎలాంటి వంటగ్యాస్ కొరత రాకుండా చూడాలని ఆదేశించారు.ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, బీసీ సంక్షేమ సాధికారతాధికారి రమేష్, డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, డీఎస్ఓ మోహన్ బాబు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల జిల్లా సమన్వయకర్త మురళి, ఏపీఈడబ్ల్యుఐడీసీ ఈఈ రాయన్న పలువురు ఏఎస్డబ్ల్యూఓ లు పాల్గొన్నారు.

## యోగ కోర్సులను పునరుద్ధరించాలి అని వినతి పత్రం.



**మచిలీపట్నం మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా విశ్వవిద్యాలయంలో కరోనా సమయంలో ఆగిపోయిన యోగ కోర్సులను పునరుద్ధరించాలని రిజిస్టర్, ఎన్. ఉషను, డీన్ బసవేశ్వర రావులను వరల్డ్ కమ్యూనిటీ సర్వీస్ సెంటర్ ప్రొఫెసర్, వనజా మూర్తి కోరారు. మంగళవారం కృష్ణా విశ్వవిద్యాలయంలో గతంలో వరల్డ్ కమ్యూనిటీ సర్వీస్ సెంటర్, విశ్వ సముదాయ సేవా సంఘం ల ఆధ్వర్యంలో యోగ డిప్లమో కోర్సులు, పీజీ కోర్సులు నిర్వహించాము అన్నారు. కరోనా సమయంలో ఆగిపోయిన ఈ కోర్సులను విజయవాడ మాంటిస్సోరి కళాశాల లో పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. గతంలో విశ్వవిద్యాలయం తో చేసుకున్న ఎంవోయూను రిజిస్ట్రార్కు ప్రొఫెసర్ వనజా మూర్తి అందజేశారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కృష్ణా జిల్లా కలెక్టర్, డీకే బాలాజీ యోగాను ఎంతో ప్రోత్సహిస్తున్నారు అన్నారు. విజయవాడలో పున ప్రారంభించే శిక్షణా తరగతుల కు యోగాలో పీజీ చేసిన వారిని నియమిస్తామని ప్రొఫెసర్ వనజా మూర్తి తెలిపారు. కాగా మచిలీపట్నంలో ఎస్ ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల లో 12 రోజులఫౌండేషన్ కోర్సు, మూడు నెలల సర్టిఫికెట్ కోర్సు, ఆరు నెలల డిప్లమో కోర్సుల పై శిక్షణ ఇస్తాము అన్నారు. విద్యార్థులకు యోగాతో పాటు మానసిక ప్రశాంత వాతావరణంపై శిక్షణ ఇస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ లెక్చరర్లు, దిలీప్, సుశీల, యోగ మాస్టర్లు, ముదిగొండ శాస్త్రి, చింతయ్య, రేవతి, క్రాంతి కుమారులు పాల్గొన్నారు.

## గ్యాస్ కష్టాలు..

**ఇండియన్ గ్యాస్ ముందు క్యూ కట్టిన వినియోగదారులు.**



**మచిలీపట్నం మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ కష్టాలు తప్పడం లేదు. వారం రోజుల క్రితం గ్యాస్ బుక్ చేసిన సరఫరా చేయడం లేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం ఇండియన్ గ్యాస్ గోడౌన్ ముందు వినియోగదారులు గ్యాస్ కోసం గంటల తరబడి క్యూలో నిరీక్షించారు. గ్యాస్ కోసం జనం గోడౌన్ ముందు బారులు తీరడం చూస్తుంటే గ్యాస్ సరఫరా లో తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది.వినియోగదారులు గ్యాస్ బుక్ చేసి రెండు, మూడు రోజులు అవుతున్న సరే ఇంటికి సరఫరా చేయడం లేదన్నారు. గ్యాస్ కోసం వినియోగదారులు పడుతున్న ఇబ్బందులు ఉన్నతాధికారులు గ్రహించాలన్నారు. గతంలో మాదిరిగా బుక్ చేసిన వెంటనే గ్యాస్ సరఫరా చేసి వినియోగదారులను గ్యాస్ కష్టాల నుండి విముక్తులను చేయాలని కోరారు.

## పల్లెల్లో ఆరోగ్య కేంద్రాలతో అందుబాటులో వైద్యం

**మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**



**ఇబ్రహీంపట్నం, మార్చి 17(వార్తా ప్రభ ప్రతినిధి):** పల్లెల్లో ఆరోగ్య కేంద్రాల నిర్మాణంతో వైద్యసేవలు అందుబాటులోకి తేవడంతో పాటు ప్రజారోగ్య సంరక్షణకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. మండలంలోని ఈలప్రోలు గ్రామంలో రూ.36లక్షల 15వ ఆర్థికసంఘం నిధులతో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం (హెల్త్ సెంటర్) నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ సెంటర్లు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. సార్వత్రిక ఆరోగ్య సంరక్షణను సాధించడం, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను బలోపేతం చేయడమే గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ప్రధాన లక్ష్యమన్నారు. మైలవరం నియోజకవర్గంలో రూ.9.35 కోట్లతో 29 హెల్త్ సెంటర్ల నిర్మాణాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో భవనం పూర్తి చేయాలని ఆదేశించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎంపీపీ పాలడుగు జోత్స్న, జంపాల సీతారామయ్య, స్థానిక టిడిపి నేతలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ కొరత లేదు పుకార్లు నమ్మవద్దు.

**బిజెపి నాయకులు కోట్రపోలు కృష్ణ**



**ముదినేపల్లి, మార్చి 17 (వార్తా ప్రభ)** ముదినేపల్లి మండలంలో వంట గ్యాస్ కొరతపై సోషల్ మీడియాలో వ్యాపిస్తున్న పుకార్లను నమ్మవద్దని బీజేపీ నాయకులు ప్రజలకు సూచించారు. కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ సూచనలతో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక భారత్ గ్యాస్ ఏజెన్సీని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు కొరత ఏర్పడుతుందనే వదంతులు అసత్యమని, ప్రజలు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని తెలిపారు. గ్యాస్ సరఫరా యథావిధిగా కొనసాగుతోందని స్పష్టం చేశారు.ప్రజలు ముందస్తుగా అధికంగా బుకింగ్స్ చేయడం వల్ల తాత్కాలిక ఒత్తిడి ఏర్పడిందని, సాధారణంగా రోజుకు 50--60 లక్షల బుకింగ్స్ ఉండగా ఇటీవల అది కోటి దాటినట్లు చెప్పారు. ప్రస్తుతం బుకింగ్స్ సంఖ్య 70--80 లక్షల మధ్యకు తగ్గిందని, ఒకటి రెండు రోజుల్లో పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి చేరుకుంటుందని వివరించారు.కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులు, హాస్టళ్లకు కూడా ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా కొనసాగుతోందని తెలిపారు. దేశంలో పెట్రోలు, గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, హర్మూజ్ జలసంధి మార్గం ద్వారా సరఫరా నిరాటంకంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. దేశీయ ఉత్పత్తి కూడా సుమారు 30 శాతం వరకు పెరిగిందని తెలిపారు.ప్రతిపక్షాల విమర్శలకు స్పందిస్తూ, గతంలో 14 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉండగా ప్రస్తుతం అవి 33 కోట్లకు చేరుకున్నాయని, అందులో 10.5 కోట్ల ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని పేర్కొన్నారు.యుద్ధ పరిస్థితుల ప్రభావం భారత్‌పై లేదని స్పష్టం చేశారు.స్థానిక గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది ప్రకారం, సాధారణంగా రోజుకు 250 బుకింగ్స్ వస్తాయని, ప్రస్తుతం అసాధారణంగా డిమాండ్ పెరగడంతో ఒత్తిడి ఏర్పడిందని తెలిపారు. ఈ రోజు 540 సిలిండర్లు అందుకుని వినియోగదారులకు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి కొల్లిపర నాగరాజు, జిల్లా ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షుడు మొవ్వ ఫణీంద్ర, మండల యువమోర్చా అధ్యక్షుడు తలగడదీవి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణంగా గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్ షాపు నిర్వహణ

- ● రెండేళ్లలో 1000 వ్యాగన్లు తయారు చేయడమే తమ లక్ష్యం ● రైల్వే వ్యాగన్ వర్క్ షాపు సీడబ్ల్యూఎం ఎస్.శ్రీనివాస్ ● 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలు






**ఇబ్రహీంపట్నం, మార్చి 17 (వార్తా ప్రభ ప్రతినిధి):** నాణ్యతే ప్రమాణంగా గుంటుపల్లి వ్యాగన్ వరకు షాప్ నిర్వహణ చేస్తున్నామని,వచ్చే రెండేళ్లలో ఏడాదికి 1000 వ్యాగన్లు తయారు చేయడమే తమ లక్ష్యమని రైల్వే వ్యాగన్ వర్క్ షాపు సీడబ్ల్యూఎం ఎస్.శ్రీనివాస్ తెలిపారు. గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్ షాపు ప్రారంభమై 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలు స్థానిక రైల్వే ఇన్ స్టిట్యూట్ లో మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే ఈ స్వర్ణోత్సవ వేడుకలను పురస్కరించుకుని చీఫ్ వర్క్ షాపు మేనేజర్ శ్రీనివాస్ వర్క్ షాపు టూర్ నిర్వహించి ప్రతి విభాగాన్ని పర్యవేక్షించారు. వ్యాగన్ల సర్వీసింగ్, రీ - హాబిలిటేషన్ ప్రక్రియపై మీడియాకు క్షేత్ర స్థాయిలో వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 1974లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ వ్యాగన్ వర్క్ షాపు నిర్మాణానికి శంకుస్థాపన చేయగా 1976లో వ్యాగన్ల తయారీ ప్రారంభమైనట్లు చెప్పారు. ఐదు వ్యాగన్లతో ప్రారంభమై దినదినాభివృద్ధి చెందుతూ ఇప్పుడు నెలకు 650, ఏడాదికి 8200 వ్యాగన్లు తయారు చేస్తున్నామని చెప్పారు. ఇక్కడ 200 మంది రెగ్యులర్ ఉద్యోగులు, 500 మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నట్లు వివరించారు. దేశంలోనే రెండో అతిపెద్ద వర్క్ షాపుగా గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్ షాపు రికార్డు సృష్టించిందన్నారు. గత నాలుగేళ్ల నుంచి 40 శాతం ఉత్పత్తిని పెంచామన్నారు. 6000 వ్యాగన్ల నుంచి 6200 వ్యాగన్లను తయారు చేస్తున్నామని తెలిపారు. వచ్చే రెండేళ్లలో 10000 వ్యాగన్ల తయారు కోసం ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.200 కోట్లు మంజూరు చేసిందన్నారు. రూ.50 కోట్లతో పనులు ప్రోగ్రెస్ లో ఉన్నాయని, రూ.150 కోట్లతో చేస్తున్న పనులు వివిధ దశల్లో ఉన్నాయని వివరించారు. ఈ రూ.200 కోట్లు ఖర్చు చేస్తే వెయ్యి వ్యాగన్లు తయారు చేయగలమని స్పష్టం చేశారు. దేశంలో కొత్త ఆవిష్కరణ జరిగితే ఇక్కడ నుంచే ప్రారంభమైందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. దీనికి ఇక్కడ ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయడమే కారణమన్నారు. ఈ వర్క్ షాప్ లో రైల్వేస్ లోనే కాకుండా ప్రైవేట్ సెక్టార్ల వ్యాగన్లను కూడా రిపేరు చేస్తున్నామని చెప్పారు. దీంతో దేశంలోని జీడీపీ గణనీయంగా పెరుగుతుందన్నారు. భారతీయ రైల్వేస్ లో అన్ని వ్యాగన్ వర్క్ షాపుల కంటే గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్ షాపునకు ప్రాధాన్యత ఇచ్చి వారి వ్యాగన్లను రిపేర్ నిమిత్తం ఇక్కడికి పంపుతున్నారంటే, ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయడమే కారణమన్నారు. అలాగే ఇక్కడ ఉద్యోగుల సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా ఉద్యోగ ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రభుత్వం నుంచి మూడు నెలల్లో అన్ని ప్రయోజనాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ఒకప్పుడు హడావిడిగా పని చేసి వెళ్ళిపోయే కార్మికులు ఇప్పుడు భద్రతతో, నాణ్యతతో ఎలాంటి ప్రమాదం జరగకూడదని దృక్పథంతో పనిచేస్తున్నారని చెప్పారు. దీంతో ఒక ఏడాది నుంచి ఎటువంటి పెద్ద ప్రమాదం జరగలేదన్నారు. అలాగే ఉద్యోగుల సంక్షేమం కాలనీ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్వార్టర్లు, రోడ్లు అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. వ్యాగన్ వర్క్ షాప్ లో దుమ్ము, బూడిద కాలుష్యాన్ని తగ్గించేందుకు పదివేల మొక్కల నాటి పెంచుతున్నామని వివరించారు. షాపులోని వివిధ సెక్షన్లలో ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తున్నామన్నారు. గత నాలుగేళ్లలో వర్క్ షాపు 40 శాతం గ్రోత్ సాధించిందని చెప్పారు. నిబద్ధత పనిచేసి ఈ విజయానికి కారణమైన ఉద్యోగులు, కార్మికులు, సూపర్ వైజర్లు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. సాయంత్రం రైల్వే ఇన్ స్టిట్యూట్ లో స్వర్ణోత్సవ సంబరాలు నిర్వహించారు. ఉద్యోగుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో వ్యాగన్ వర్క్ షాపు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## జీజీహెచ్‌లో యూత్ టైం బ్యాంక్

- వినూత్న కార్యక్రమాల ద్వారా సేవాభావం
- సేవలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ, మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా యువజన సర్వీసులు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూత్ టైం బ్యాంకు సేవలను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం న్యూ జీజీహెచ్‌లో యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, వైద్యాధికారులతో కలిసి ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, వాసవ్య మహిళా మండలి చేయూతతో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని ఓపీడీ బ్లాక్, డా. ఎన్టీఆర్ వైద్య సేవ, స్కానింగ్ బ్లాక్ తదితర ప్రాంతాల్లో యూత్ టైం బ్యాంక్ విధానం కింద యువత అవసరమైన వారికి సేవలు అందించనుంది. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, నిరక్షరాస్యులు తదితరులు అవసరమైన వైద్య సేవలు పొందడంలో జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన 20 నుంచి 30 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛందంగా రోజూ సేవలు అందిస్తారు. టైం బ్యాంకు విధానంలో సేవలు అందించే వారికి ఇంటర్న్‌షిప్‌లో ప్రత్యేక మార్కులు కూడా ఇచ్చేందుకు మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యువత అవసరమైన వారికి సేవలు అందించేందుకు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. యూత్ టైం బ్యాంక్ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా సేవాభావం పెంపొందడమే కాకుండా, సమాజంలో పరస్పర సహకారం బలపడుతుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం వచ్చే వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, నిరక్షరాస్యులకు ఈ సేవలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని చెప్పారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు చూపుతున్న సేవాస్ఫూర్తి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డా. ఏడుకొండలు, ఆర్ఎంవో డా. పద్మావతి, ఆంధ్ర లయోలా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విజయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, వాసవ్య మహిళా మండలి సభ్యులు, యువజన సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కోసారి అవమానమే బహుమానంగా మారవచ్చు

**-హాస్య బ్రహ్మ డా. శంకర్ నారాయణ**





**చందానగర్,మార్చి 17 (వార్తాప్రభ):**పరాభవనామ సంవత్సరంలో పరాభవాలపై భయపడాల్సిన అవసరం లేదని, ఒక్కోసారి అవమానమే బహుమానంగా మారుతుందని హాస్య బ్రహ్మ డా. శంకరనారాయణ అన్నారు. పేరుతో వ్యక్తిత్వం నిర్ణయించబడదని చమత్కారంగా వ్యాఖ్యానిస్తూ సభను అలరించారు.ఉగాది సందర్భంగా చందానగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయ ప్రాంగణంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించగా, పలువురు సాహితీవేత్తలు పాల్గొన్నారు.సుమారు 50 మంది కవులు తమ కవితా మాధుర్యాన్ని వినిపించగా, అనంతరం అతిథులను సత్కరించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## పంచాయతీ కార్యదర్శులు మెరుగైన సేవలందించాలి.

**77 మందికి గ్రేడ్-3 పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి.**

**కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.**



**మచిలీపట్నం మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ పంచాయతీ కార్యదర్శులకు తెలియజేశారు.ఉమ్మడి కృష్ణా జిల్లాలో మొత్తం 77 మంది గ్రేడ్ -4 పంచాయతీ కార్యదర్శులను గ్రేడ్ -3 గా పదోన్నతులు కల్పించారు. జిల్లా కలెక్టర్ డి. కె బాలాజీ చేతుల మీదగా పదోన్నతుల ఉత్తర్వులు అందజేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లా లో వివిధ మండలాల్లో పని చేస్తున్న గ్రేడ్ -4 పంచాయతీ కార్యదర్శులకు సీనియారిటీ ప్రకారం 77 మంది అర్హత పొందగా వారందరికీ పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదోన్నతి బాధ్యత మరింత పెంచుతుందని ప్రతి ఒక్క పంచాయతీ కార్యదర్శి తదనుగుణంగా లక్ష్యాలు అందుకునే దిశగా సమర్ధవంతంగా ముందుకు సాగాలని సూచించారు. పదోన్నతులు పొందిన అర్హులకు జిల్లా పంచాయతీ అధికారి డా. జె. అరుణ అభినందనలు తెలియజేసారు. అనంతరం నూతనంగా పదోన్నతులు పొందిన కార్యదర్శులు అంగన్వాడీ కేంద్రాల్లోన్ని చిన్నారులకు రంగు పెన్సిల్స్ (క్రేయన్స్ ) వితరణగా అందజేశారు.

## రంజాన్ సందర్భంగా బట్టల పంపిణీ



**ఇబ్రహీంపట్నం, మార్చి 17(వార్తా ప్రభ ప్రతినిధి):**పవిత్ర రంజాన్ పండగ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కాచవరం గ్రామంలో మండల ప్రభుత్వ ఖాజీ షేక్ నాగుల్ మీరా పేదలకు బట్టలు పంపిణీ చేశారు. వారితోపాటు పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు బట్టలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు సంపాదించిన దాంట్లో కొంత జకాత్ ద్వారా పేదలకు అందజేయాలని ప్రవక్త నిర్దేశించారన్నారు. ఎందుకంటే పేదవారు కూడా పండగ చేసుకున్నప్పుడే పండగ అవుతుందని... మనకున్న దాంట్లో సాటివారికి సహాయపడుతూ ఉండాలని కోరారు.

## ట్రాక్టర్ ఢీ.. సైక్లిస్ట్ మృతి.

**మచిలీపట్నం మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం బైపాస్ రోడ్ లో రోడ్డు ప్రమాదం ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. సేకరించిన వివరాల ప్రకారం మచిలీపట్నం లక్ష్మణాపురానికి చెందిన పీటర్ మత్తే (70) అనే వృద్ధుడు ట్రాక్టర్ ఢీకొట్టడంతో మృతి చెందాడు. మూడు స్తంభాల సెంటర్ నుండి వేగంగా వెళ్తున్న ట్రాక్టర్ సైకిల్ పై వెళ్తున్న వృద్ధుడు ను ఢీకొట్టడంతో అక్కడక్కడ ప్రాణాలు కోల్పోయాడు. కేసు నమోదు చేసిన చిలకలపూడి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.పోలీసులు మృతుని సమాచారాన్ని కుటుంబ సభ్యులకు తెలపడంతో కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.





విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లో మంగళ వారం తో కౌన్సిల్ పదవీకాలం ముగింపు సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు , మాజీ డిప్యూటీ మేయర్, వైసీపీ ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ యాదవ్ ను అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింక నారాయణ రావు యాదవ్, జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, యూత్ అధ్యక్షులు ఆలా అనంతరామయ్య యాదవ్, యూత్ జనరల్ సెక్రటరీ దుగ్గని సూర్య యాదవ్ తదితరులు ఘనంగా సత్కరిస్తున్న చిత్రం **- వార్తాప్రభ, విజయవాడ పశ్చిమ**

## సేంద్రియ సాగుకు చేయూత ఇవ్వాలి..

**- ఔత్సాహిక రైతులకు సులభంగా రుణాలు అందించాలి**

**- కీలక ప్రగతి సూచికల (కేపీఐ) సాధనలో బ్యాంకులు భాగస్వాములు కావాలి**

**- డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశంలో కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**



**విజయవాడ, మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాను సేంద్రియ వ్యవసాయ ఉత్పతులకు హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో ఆర్గానిక్ ఫార్మింగ్‌ను ప్రోత్సహించేందుకు బ్యాంకులు కృషిచేయాలని, ఔత్సాహిక రైతులకు సులభంగా రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లాస్థాయి సమీక్షా కమిటీ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ బ్యాంకులకు సంబంధించిన 555 బ్రాంచ్‌ల ద్వారా అందుతున్న సేవలు, వివిధ బ్యాంకింగ్ సూచికల్లో పురోగతి, వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాల సాధన తదితరాలపై చర్చించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 83,500 కోట్లు లక్ష్యం కాగా డిసెంబర్ 31 నాటికి రూ. 88,269 కోట్ల పంపిణీతో 106 శాతం మేర లక్ష్యాన్ని సాధించినట్లు ఎల్‌డీఎం వివరించారు. ప్రాధాన్య రంగంలో 79 శాతం, ప్రాధాన్యేతర రంగంలో 123 శాతం మేర చేరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఆరోగ్యకర జీవనశైలికి పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా ప్రకృతి సాగు ఉత్పత్తులకు డిమాండ్ ఎక్కువైందని.. భవిష్యత్తు అంతా ఆర్గానిక్ ఉత్పత్తులదేనని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటికే 50 వేల ఎకరాల్లో ఆర్గానిక్ ఫార్మింగ్ జరుగుతోందని.. వచ్చే ఒకట్రెండు సంవత్సరాల్లో లక్షకు పైగా ఎకరాల్లో ఈ విధానం అమలు దిశగా రైతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆర్గానిక్ ఫార్మింగ్ రైతులకు రుణ మద్దతు అందించాలని సూచించారు. జిల్లాలో వ్యవసాయం, పశుసంవర్ధక, ఎంఎస్ఎంఈల అభివృద్ధిలో బ్యాంకులు కీలక పాత్ర పోషించాలన్నారు. పీఎంఈజీపీ, ముద్రా, పీఎం విశ్వకర్మ, పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ స్కీమ్ (పీఎంఎఫ్ఎంఈ) తదితర పథకాలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో బ్యాంకులు భాగస్వాములుగా వ్యవహరించి, అర్హులైన లబ్ధిదారులకు సమయానికి రుణాలు అందించాలని ఆదేశించారు. జిల్లాలో కీలక ప్రగతి సూచికలు (కేపీఐ) సాధనలో బ్యాంకులు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని చెప్పారు. ముఖ్యంగా స్వయం ఉపాధి, స్వయం సహాయక మహిళా సంఘాలు, యువతకు ఆర్థిక సహాయం అందించడంపై దృష్టిసారించాలని సూచించారు. ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త సాకారానికి సమష్టి కృషి అవసరమన్నారు. కౌలు రైతులకు రుణాలకు సంబంధించిన లక్ష్యాలను కూడా చేరుకునేందుకు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. గుంటుపల్లిలోని రైజ్ కేంద్రం కార్యకలాపాలను మరింత ముందుకు తీసుకెళ్లడంలో బ్యాంకింగ్ పాత్రను వివరించారు. కృత్రిమ మేధ (ఏఐ )వంటి సాంకేతిక నైపుణ్యాలు మహిళా పారిశ్రామికవేత్తల జీవితాల్లో ఎలాంటి మార్పులకు కారణమవుతాయనే అంశాన్ని కూడా వివరించారు. సమావేశంలో భాగంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రాధాన్యతరంగ నాబార్డు పొటన్షియల్ లింక్డ్ రుణ ప్రణాళిక (రూ. 39,038 కోట్లు)ను ఆవిష్కరించారు. సమావేశంలో లీడ్ బ్యాంక్ యూబీఐ రీజనల్ హెడ్ ఎంవీ తిలక్, ఆర్‌బీఐ మేనేజర్ రాజేష్ కుమార్ కుంద్, నాబార్డు డీడీఎం ప్రథ్వి, ఎల్‌డీఎం కె.ప్రియాంక, ఆర్‌సేతి డైరెక్టర్ అమరేశ్వర్‌రెడ్డి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు హాజరయ్యారు.

## ఏమినేని రవిచంద్రకు ఉగాది అవార్డు

**జర్నలిజం, కళారంగాల్లో విశిష్ట సేవలకు గుర్తింపు**



**అనంతపురము, మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రముఖ పౌరాణిక నటుడు, సీనియర్ జర్నలిస్టు ఏమినేని రవిచంద్రకు రాష్ట్ర ప్రభుత్వ ఉగాది అవార్డు దక్కింది. సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. పౌరాణిక నటుడిగా, జర్నలిస్టుగా నాలుగు దశాబ్దాలకు పైగా అనుభవం ఉన్న రవిచంద్రకు ఉగాది అవార్డు దక్కడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ గ్రామీణ జర్నలిస్టుగా రెండుసార్లు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

## గండిమైసమ్మ రెవెన్యూ అధికారికి బీజేపీ వినతి

**● నెరవేర్చని హామీలపై దుండిగల్ సర్కిల్ బీజేపీ నాయకుల ఆగ్రహం.● భూ సమస్యలు, పెన్షన్ల జాప్యంపై ఎంఆర్ఓకు మెమోరాండం అందజేత. ● బౌరంపేట పార్కులో అక్రమ చర్చి నిర్మాణాలను తొలగించాలని డిమాండ్.**





**దుండిగల్, మార్చి 17, (వార్తాప్రభ)** : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దుండిగల్ మున్సిపల్ బీజేపీ కమిటీ ఆధ్వర్యంలో గండిమైసమ్మ -- దుండిగల్ మండల రెవెన్యూ అధికారికి మెమోరాండం సమర్పించారు. బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్నా నిరుద్యోగ భృతి, రైతు భరోసా, పెన్షన్ల పెంపు వంటి కీలక హామీలు నెరవేరలేదని విమర్శించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల జారీలో జాప్యం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా వీధి దీపాలు, పారిశుధ్యం వంటి కనీస మౌలిక సదుపాయాలను ప్రభుత్వం విస్మరించిందని ధ్వజమెత్తారు.

**అక్రమ నిర్మాణాల తొలగింపునకు డిమాండ్:** అనంతరం బౌరంపేట ఇందిరమ్మ కాలనీ పార్కులో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ చర్చి నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. గతంలో కోర్టు ఆదేశాల ప్రకారం కేవలం షామియానా వేసుకుని కార్యక్రమాలు చేసుకోవాలే తప్ప, ఎటువంటి శాశ్వత కట్టడాలు చేపట్టకూడదని గుర్తు చేశారు. నిబంధనలు అతిక్రమించి కట్టిన నిర్మాణాలను వెంటనే తొలగించాలని డెప్యూటీ కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి. విగ్నేశ్వర చారి, దాసరి శ్యామ్ రావు, కొమ్ము మంగమ్మ, గోనె మల్లారెడ్డి, ఏ. శ్రీశైలం యాదవ్, ప్రభాకర్ రెడ్డి, నరసింహ చారి, నర్సింగ్ రావు, ఎం. వెంకటేష్ నాయక్, సీతారాం రెడ్డి, భాను గౌడ్, నడికట్ల రోజా, రాజ్ కుమార్, అతీష్ బాబు, యశ్వంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ దందా నడిపించిన వైసీపీ ముఠాకి మాట్లాడే అర్హత లేదు

**● ఏపీలో కూటమి ప్రభుత్వం ఉక్కు పాదం......● యువత భవిష్యత్తును నాశనంబి చేసింది వైసిపి..... తప్పు చేసిన ఎవరైనా వదిలేదే లేదు....● టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్......**



**అమరావతి మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డ్రగ్స్ దందా నడిపించిన వైసీపీ ముఠాకి మాట్లాడే అర్హత లేదని, డ్రగ్-ఫ్రీ ఆంధ్రప్రదేశ్ కూటమి లక్ష్యం పుట్టా మహేష్ విషయంలో పార్టీ నిర్ణయం ప్రాసెస్ ప్రకారం జరుగుతోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ పై వచ్చిన డ్రగ్స్ ఆరోపణలపై 12 గంటల్లోనే టీడీపీ అధిష్టానం చర్యలు తీసుకుందని, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని లేఖ రాసిందని. 5 రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ నోటీసులు ఇచ్చిందని ఆయన తెలిపారు. ఒక ఎంపీ మీద ఆరోపణ రాగానే విచారణ కూడా పూర్తికాకముందే నైతికతను పాటిస్తూ ఎంపీ పుట్టా మహేష్ కు షోకాజ్ నోటీసులు ఇచ్చి, పార్టీ కార్యక్రమాల నుంచి దూరం పెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం డ్రగ్స్ ఉక్కుపాదం మోపుతోందని. ఇక్కడ చట్టం అందరికీ ఒక్కటేనని, సామాన్యుడైనా, ఎంపీ అయినా, మంత్రి కొడుకైనా, రాజకీయ నాయకుడి బిడ్డైనా ఎవరైనా డ్రగ్స్ వందాలో పాల్గొన్నారంటే కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోకూడదని కూటమి ప్రభుత్వం "ఈగల్" విభాగం ఏర్పాటు చేసి రాష్ట్రంలో గంజాయి పేరు కూడా వినిపించకుండా కఠిన చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. వైసీపీ పార్టీలగా హంతకులను, బూతు వీడియోల వీరులను కాపాడే సంస్కృతి టీడీపీది కాదని. యువత భవిష్యత్తును నాశనం చేస్తూ డ్రగ్స్ దందా చేసిన కొండారెడ్డి "ఈగల్ టీమ్కు దొరికినా, అతన్ని వెనకేసుకొస్తున్న వైసీపీ ముఠాకు డ్రగ్స్ గురించి మాట్లాడే నైతిక అర్హత ఎక్కడ ఉందా? అని ఆయన ప్రశ్నించారు. డ్రగ్స్ వ్యాపారం చేస్తున్న వ్యక్తిని పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా పిట్ట కథలు చెబుతున్నారని ఆయన విమర్శించారు. మంచివాడని చంకనేసుకుని తిరుగుతూన్న వైసీపీ.తాము, తమ పార్టీ డ్రగ్స్ యువత జీవితాలను ధ్వంసం చేయడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టంగా నిరూపించుకున్నారని ఆయన తెలిపారు. తప్పు చేసిన వారు ఎవరైనా సరే వదిలేది లేదని తెలుగుదేశం పార్టీ స్పష్టంగా సంకేతాలు పంపిందని మరి ఇదే నైతికత వైసీపీ పార్టీలో ఎప్పుడైనా ఎక్కడైనా ఉందా ? అని ఆయన ప్రశ్నించారు. దళిత డ్రైవర్ ను హత్య చేసి డెడ్ బాడీని డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబు పై జగన్ రెడ్డి తీసుకున్న చర్యలు ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. ఫోటోలు దిగలేదా? అని గలీజ్ రాజకీయం కాదా అని ఆయన ప్రశ్నించారు దేశం మొత్తం చీకొట్టిన "న్యూడ్ కాల్స్"వివాదములో గోరంట్ల మాధవ్ ను సస్పెండ్ చేశారా అని ప్రశ్నించారు ముందు యాక్టివ్ గా ఉండాలి జగన్ రెడ్డి ఢిల్లీలో గోరంట్ల మాధవతో స్వాగత సత్కారాలు అందుకున్నాడని ఆయన విమర్శించారు. విశాఖలో ఎల్ఏసిడి డ్రగ్స్ అమ్ముతూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిన వైసీపీ విద్యార్థి విభాగం నేత పులగం కొండారెడ్డి పై వైసీపీ పార్టీ ఏ చర్య తీసుకుందని ఆయన ప్రశ్నించారు వైసిపి సొంత నేతలు డ్రగ్స్ మాఫియా నడుపుతుంటే నోరు మెదపని సాక్షి మీడియా ఇవాళ నీతులు చెబుతుంటే జనం అవుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. తప్పు చేస్తే సొంత పార్టీ వారిని శిక్షించే దమ్ము ముఖ్యమంత్రి చంద్రబాబుకే ఉందని ఆయన చెప్పారు. కానీ నేరగాళ్లను నెత్తిన పెట్టుకుని ఊరేగే వైసిపికి నీతులు చెప్పే హక్కు ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. **వైసిపి హయాంలో గంజాయి ఆంధ్రప్రదేశ్. .......** ఐదేళ్లు రాష్ట్ర అభివృద్ధి గురించి ఏ రోజు పట్టించుకోలేదు కానీ గంజాయి డ్రగ్స్ మద్యం మాఫియాలను ప్రోత్సహించి యువతను మత్తు పదార్థాల బానిసలుగా మార్చి వారిలో నేర ప్రవృత్తిని పెంచడంలో ముందుండి జగన్మోహన్ రెడ్డి నడిపించాడని ఆయన మండిపడ్డారు ఐదేళ్లు వేల పార్టీలు. వేడుకలతో సంబంధం లేకుండా డ్రగ్స్ ఏరులై పారించారని. ఎంతోమంది యువత భవిష్యత్తుతో జగన్ రెడ్డి ఆడుకున్నాడని ఆయన విమర్శించారు నన్ను అన్నపూర్ణ ఆంధ్ర ప్రదేశ్ ను గత వైసిపి పాలనలో గంజాయి ఆంధ్రప్రదేశ్గా మార్చారని. గంజాయి శర్మ నాకు ఆంధ్రను దేశ రాజధానిగా వైసిపి నిలిపిందని ఆయన విమర్శించారు విశాఖలో స్టేట్ క్యాపిటల్ గా మారుస్తానని చెప్పి డ్రగ్స్ క్యాపిటల్ గా మార్చారని ఆయన విమర్శించారు విజయవాడలోని ఆశి ట్రేడర్స్ పేరుతో ముంద్రా పోర్టులో రూ ఇరవై ఒక్క వేల కోట్లు విలువైన హెరాయిన్ దిగుమతిలో వెనుక వైసిపి ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి ఉన్నాడని ఆయన విమర్శించారు. 2021 లో దేశంలో పట్టుబడ్డ 7.49 లక్షల కిలోల గంజాయిలో 2 లక్షల కిలోలు ఏపీలోనే పట్టుబడ్డాయని ఆయన తెలిపారు వైసీపీ పాలలో రాష్ట్రంలో మత్తు పదార్థాలకు బానిసలై గత ఐదేళ్ల పాలనల్లో 1.745 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆయన విమర్శించారు వైసిపి హయాంలోనే దేశవ్యాప్తంగా 272 జిల్లాల్లో మాదక ద్రవ్యాల వినియోగం. ప్రభావం తీవ్రంగా ఉన్నట్టు కేంద్రం గుర్తిస్తే అందులో ఉమ్మడి విశాఖ తూర్పుగోదావరి పశ్చిమ గోదావరి కృష్ణాజిల్లాలు ఉన్నాయి అని ఆయన తెలిపారు వైసీపీ పాలనలో దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన మూలాలు ఏపీలోనే బయటపడుతున్నాయని ఆయన విమర్శించారు ఒక గంజాయే కాదు. హెరాయిన్.కొకైన్ గంజాయి, పట్టుబడిన మూలాలు గంజాయి వంటి భయంకర మత్తు పదార్థాల మాఫియా రాష్ట్రంలో విచ్చలవిడిగా చెలరేగిపోయిందని ఆయన విమర్శించారు వైసీపీ పాలనలో బెంగళూరులో కస్టమ్స్ అధికారులు ఒక పార్సిల్ లో పరిశీలించగా 4.49 కిలోల ఎఫిడ్రిన్ అనే మత్తు పదార్థం దొరికిందని ఆయన తెలిపారు ఇది విజయవాడ భారతి నగర్ లో ప్రైవేట్ కొరియర్ సంస్థ నుంచి ఆస్ట్రేలియా కు వెళ్లినట్టు గుర్తించారని ఆయన తెలిపారు గంజాయి ముద్ద పదార్థాలు ఆన్ లైన్ షాపింగ్ ల ద్వారా విదేశాలకు సైతం రవాణా జగన్ రెడ్డి పాలనలో జరిగిందని ఆయన విమర్శించారు. లిఓటమి ప్రభుత్వం నుంచి తీసుకుంటున్న చర్యలు ; . కూటమి ప్రభుత్వం గంజాయి నిర్మూలనపై ప్రతిష్ట చర్యలు ద్వారా గంజాయి ఆంధ్రప్రదేశ్ అనే మచ్చను తొలగించి. మళ్లీ అన్నపూర్ణ ఆంధ్ర ప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు కృషి ప్రారంభమైందని ఆయన తెలిపారు. రాష్ట్రాన్ని మాదకద్రవ్యాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని పాతర్ల రమేష్ తెలిపారు.

## గాయపడిన లారీ డ్రైవర్ పట్ల ఔదార్యం

## చాటుకున్న బొళియశెట్టి శ్రీకాంత్



**జి.కొండూరు మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి):**బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కన ఆగివున్న సిలెండర్ లారీని ఢీకొని తీవ్ర గాయాలతో రోడ్డు పక్కన పడి ఉన్న లారీ డ్రైవర్ పట్ల జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బొళియశెట్టి శ్రీకాంత్ ఔదార్యంతో సపర్యలు చేశారు.జి.కొండూరు గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ సుధీర్ మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో కొండపల్లి మున్సిపాలిటీ హెచ్పిసిఎల్ గ్యాస్ ప్లాంట్ వద్ద డ్యూటీ దిగి బైక్ పై ఇంటికి వెళ్తున్న క్రమంలో బైక్ అదుపు తప్పడంతో ఆగివున్న సిలెండర్ లారీని ఢీ కొట్టాడు.అదే సమయంలో కొండపల్లి నుంచి కొండూరు వెళ్తున్న బొళియశెట్టి శ్రీకాంత్ గమనించి వెంటనే కారు ఆపి గాయలతో ఉన్న సుధీర్ దగ్గరకు వెళ్లారు.108 అంబులెన్స్ కి సమాచారం అందించారు.అంబులెన్స్ వచ్చిన వెంటనే అక్కడే ఉన్న డ్రైవర్ల సాయంతో సుధీర్ ను హాస్పిటల్ కు పంపించారు.శ్రీకాంత్ వెంట శ్రీనివాస్, తోటి డ్రైవర్లు ఉన్నారు.

## పోలీస్ స్టేషన్ ప్రాంగణం క్లీన్ అండ్ గ్రీన్



**ఇబ్రహీంపట్నం, మార్చి 17 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎ.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మంగళవారం శుభ్రం చేశారు. పోలీస్ సిబ్బంది పరిసరాలను శుభ్రపరిచారు. స్టేషన్ ప్రాంగణం, చుట్టుపక్కల ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స్వచ్ఛత ప్రతిఒక్కరి బాధ్యత అన్నారు. ఆరోగ్యానికి పరిశుభ్రమైన వాతావరణం ఎంతో అవసరమని తెలిపారు. స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు పోలీస్ సిబ్బంది కృషి చేస్తారన్నారు. ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పచ్చదనాన్ని పెంచేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సైలు శ్రీనివాస్, చక్రధర్, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో రైతన్న మీకోసం ప్లకార్డుల ప్రదర్శన



**చేజర్ల మార్చి 17 (వార్తాప్రభ)** మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం రైతన్న మీకోసం కార్యక్రమము ఆయా గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.మడపల్లి చేజర్ల గ్రామాలలో జరిగిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హిమబిందు పాల్గొన్నారు. ఏటూరులో జరిగిన కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొని 32 రకాల విత్తనాలను విత్తుకున్న ఎడల నేల యొక్క సత్తువను తేమశాతాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన కరపత్రాలను రైతుల ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించడం జరిగింది.

## 24 గంటలు, 48 గంటల్లో కచ్చితంగా డెలివరీ చేసేలా మూడు కొత్త పోస్టల్ సేవలు ప్రారంభించిన తపాళా శాఖ

**- హైదరాబాద్ సహా ఆరు మెట్రో నగరాల్లో అందుబాటులోకి కొత్త సేవలు**

**హైదరాబాద్, మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హైదరాబాద్ సహా ఆరు మెట్రో నగరాల్లో మూడు కొత్త పోస్టల్ సేవలను తపాళా శాఖ మంగళవారం ప్రారంభించింది. 24 గంటలు, 48 గంటల్లో కచ్చితంగా డెలివరీ అందించేలా రూపొందించిన 24 స్పీడ్ పోస్ట్, 24 స్పీడ్ పోస్ట్ పార్సిల్, 48 స్పీడ్ పోస్ట్ సేవలను ఢిల్లీలో కేంద్ర సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి ప్రారంభించారు. హైదరాబాద్‌లోని కింగ్ కోఠిలో గల భారతీయ విద్యాభవన్స్ కళాశాల ఆడిటోరియంలో సైతం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ డాక్టర్ వీణా కుమారి డెర్మల్ మాట్లాడుతూ.. ఈ కొత్త సేవలను అందుబాటులోకి తీసుకురావడం పోస్టల్ సేవల చరిత్రలో ఒక మైలురాయిగా అభివర్ణించారు. రిటైల్, బిజినెస్ వినియోగదారుల మారుతున్న అవసరాలను తీర్చడానికి, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఇండియా పోస్ట్ కొత్త సేవలను అందుబాటులోకి తెచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ కొత్త సేవలు ఇప్పుడు హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. హైదరాబాద్‌లో 38 బుకింగ్ కార్యాలయాలు, 94 డెలివరీ కార్యాలయాలు '24 స్పీడ్ పోస్ట్', '24 స్పీడ్ పోస్ట్ పార్శిల్' సేవలను నిర్వహిస్తాయని, అలాగే '48 స్పీడ్ పోస్ట్' సేవలను 176 బుకింగ్ కార్యాలయాలు, 94 డెలివరీ కార్యాలయాలు నిర్వహిస్తాయని పేర్కొన్నారు. ఈ సేవల కింద వచ్చే అన్ని కన్సైన్‌మెంట్‌లను ప్రాధాన్యతగా పరిగణిస్తామని తెలిపారు.'24 స్పీడ్ పోస్ట్' సేవలు ప్రత్యేకంగా డాక్యుమెంట్ల డెలివరీ కోసం రూపొందించారు. బుక్ చేసిన మరుసటి రోజు కల్లా డాక్యుమెంట్ల డెలివరీ పూర్తవుతుంది. '24 స్పీడ్ పోస్ట్ పార్శిల్' సర్వీసు 5 కేజీల వరకు ఉండే పార్శిళ్ల కోసం అందుబాటులోకి తెచ్చారు. ఇవి కూడా మరుసటి రోజు కల్లా డెలివరీ అవుతాయి. '48 స్పీడ్ పోస్ట్' సర్వీసు ద్వారా 48 గంటలలోపు డాక్యుమెంట్ల డెలివరీ జరుగుతుంది. డెలివరీలో ఆలస్యమైతే కొన్ని షరతులకు లోబడి నగదు వాపసు సౌకర్యాన్ని సైతం తపాళా శాఖ అందిస్తుంది.ప్రత్యేక ప్యాకేజింగ్, ఎస్ఎంఎస్ అలర్ట్‌లతో కూడిన ఎండ్-టు-ఎండ్ ట్రాకింగ్, వ్యాపార వినియోగదారుల కోసం 'ముందు బుక్ చేసి తర్వాత చెల్లించే' సౌకర్యం, ఉచిత పికప్ సేవలు, ఓటీపీ ఆధారిత సురక్షిత డెలివరీ, ఏపీఐ ఇంటిగ్రేషన్ వంటివి అదనపు ఫీచర్లు కూడా ఈ మూడు సేవల్లో ఉన్నాయి.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ ఎం.ఎస్. సుమితా అయోధ్య, హెడ్‌క్వార్టర్స్ రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ ఎన్.ఆర్. విశాలాక్షి, తెలంగాణ సర్కిల్ పోస్టల్ అకౌంట్స్ డైరెక్టర్ సంపర, హెడ్‌క్వార్టర్స్ పోస్టల్ సర్వీసెస్ డైరెక్టర్ రిప్పన్ దుల్లెట్, హెచ్.ఆర్ పోస్టల్ సర్వీసెస్ డైరెక్టర్ వై. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవీ పోరాటం - జిల్లా స్థాయి నుంచి ప్రారంభం.

**విజయవాడలో 'సురక్ష సంకల్ప కార్యశాల'**

**విజయవాడ, మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత ప్రభుత్వ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలోని నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ , జిల్లా స్థాయిలో హెచ్ఐవీ నివారణ చర్యలను బలోపేతం చేసేందుకు దేశవ్యాప్తంగా చేపట్టిన ముమ్మర ప్రయత్నంలో భాగంగా, 18 మార్చి 2026న ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో రాష్ట్ర స్థాయి 'సురక్ష సంకల్ప కార్యశాల'ను నిర్వహించనుంది. ఈ వర్క్‌షాప్‌కు భారత ప్రభుత్వ ఎన్ఏసీఓ అదనపు కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాకేష్ గుప్తా అధ్యక్షత వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, నేషనల్ హెల్త్ మిషన్ కమిషనర్ మరియు మిషన్ డైరెక్టర్ జి. వీరపాండియన్; ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కె. నీలకంఠ రెడ్డి తో పాటు రాష్ట్రవ్యాప్త జిల్లా కలెక్టర్లు, అదనపు జిల్లా కలెక్టర్లు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్‌లో హెచ్ఐవీ నియంత్రణ పురోగతిని సమీక్షించి, భవిష్యత్తు కార్యాచరణను వీరంతా కలిసి రూపొందిస్తారు. విజయవాడలో జరగనున్న ఈ కార్యశాల 'మిషన్ ఎయిడ్స్ సురక్ష'లో ఒక భాగం. ఇది ఒక కేంద్రీకృత జాతీయ కార్యక్రమం, దీని ద్వారా దేశంలోని ఎక్కువగా హెచ్ఐవీ కేసులు నమోదయిన జిల్లాల్లో ఈ ప్రత్యేక కార్యక్రమాలను వేగవంతం చేయడానికి ఎన్ఏసీఓ ప్రాధాన్యత కలిగిన రాష్ట్రాలతో వరుసగా చర్చలు జరుపుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం వయోజన హెచ్ఐవీ ప్రాబల్యం 0.58 శాతంగా ఉంది. రాష్ట్రంలో సుమారు 3,10,451 మంది హెచ్ఐవీ తో జీవిస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో జరగనున్న ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని అనకాపల్లి, అనంతపురము, అన్నమయ్య, బాపట్ల, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, ఏలూరు, గుంటూరు, కాకినాడ, కృష్ణా, కర్నూలు, నంద్యాల, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, శ్రీకాకుళం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్యసాయి జిల్లా, తిరుపతి, విశాఖపట్నం, విజయనగరం, పశ్చిమ గోదావరి, వై.ఎస్.ఆర్ కడప వంటి 23 ప్రాధాన్యత జిల్లాల్లో కార్యక్రమ అమలు, పర్యవేక్షణను బలోపేతం చేసేందుకు ప్రాధాన్యత ఇచ్చారు. ఈ జిల్లాల నుంచి కార్యక్రమ బృందాలు వర్క్‌షాప్‌లో పాల్గొని తమ పురోగతిని, సవాళ్లను వివరిస్తాయి. క్షేత్రస్థాయిలో హెచ్ఐవీ నివారణ ప్రచారాన్ని మరింత బలోపేతం చేసేందుకు లక్ష్యిత కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తాయి.విజయవాడలో జరిగే ఈ సురక్ష సంకల్ప కార్యశాల జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి భాగస్వాముల మధ్య ఉమ్మడి ప్రణాళిక కోసం ఒక వేదికగా నిలుస్తుందని భావిస్తున్నారు.

# నందిగామ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

● ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ● ప్రస్తుత పాలకవర్గ చివరి సమావేశంలో చైర్పర్సన్, కౌన్సిలర్ కు సత్కారం ● 114 కోట్లతో అభివృద్ధి పనులు ● త్వరలో 24 గంటల నీటి సరఫరా, ఆయుష్ క్లినిక్ ఏర్పాటు





**నందిగామ,మార్చి 17 (వార్తాప్రభ) :** స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లోని బాబు జగజీవన్ రామ్ బిల్డింగ్‌లో చైర్పర్సన్ మండల కృష్ణకుమారి అధ్యక్షతన నిర్వహించిన అత్యవసర ప్రస్తుత కౌన్సిల్ చివరి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కౌన్సిలర్లు మరియు మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా మున్సిపల్ కార్యాలయంలో ప్రస్తుత పురపాలక సంఘం పాలకవర్గ శిలాఫలకాన్ని ఎమ్మెల్యే సౌమ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య పట్టణ అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా మాట్లాడారు.గత సంవత్సరం కాలంలోనే నందిగామ పట్టణంలో సుమారు 114 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా టీడీపీ కౌన్సిల్ కొనసాగి ఉంటే మరింత అభివృద్ధి సాధ్యమయ్యేదని ఆమె అభిప్రాయపడ్డారు. పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, 2025 ఫిబ్రవరి నుండి 2026 ఫిబ్రవరి వరకు అన్ని వార్డుల్లో చేతి పంపులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అదేవిధంగా నాలుగు వార్డులకు కొత్త పైప్‌లైన్లు వేసి నీటి సరఫరా మెరుగుపరిచామని చెప్పారు. భవిష్యత్తులో 24 గంటల పాటు నిరంతర నీటి సరఫరా అందించేందుకు నూతన పైప్‌లైన్ ప్రాజెక్టును త్వరలో అమలు చేయనున్నట్లు వెల్లడించారు.సిఆర్డిఏ మరియు జనరల్ ఫండ్ ద్వారా సుమారు 9 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్‌ను పునరుద్ధరించామని గుర్తుచేశారు.పదవులు ముగిసినా కౌన్సిలర్లు ప్రజాసేవలో కొనసాగాలని ఆమె పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మళ్లీ కూటమి కౌన్సిల్ బోర్డు ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు త్వరలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ క్లినిక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.నందిగామ పట్టణ జనాభా యాభై వేల దాటిన నేపథ్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాల కోసం అదనంగా ఐదు కోట్ల రూపాయలు కేటాయించాలని సంబంధిత మంత్రిని కోరినట్లు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యే చైర్పర్సన్, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులను సత్కరించారు.

# ప్రైవేట్ పాఠశాలల కరెస్పాండెన్స్ లతో ప్రత్యేక సమావేశం



**నూజివీడు,మార్చి 17 (వార్తాప్రభ) :** నూజివీడు పట్టణంలోని డివిజనల్ ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ స్థాయి ప్రైవేట్ పాఠశాలల కరెస్పాండెన్స్ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజనల్ ఉప విద్యాశాఖ అధికారి డాక్టర్ పి ఎస్ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఒత్తిడి లేని విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యం మేరకు విజన్ 2047 సాకారం అవుతుందని అన్నారు. విద్యార్థులకు బలవంతంగా కాకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో సులభతరంగా చదువు పట్ల విద్యార్థులు ఆసక్తి పెంపొందే రీతిలో కొనసాగించాలన్నారు. మానసికంగా, శారీరకంగా చదువుపై శ్రద్ధ వహించేలా అన్ని విధాల విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. చదువుతో విద్యార్థులను మనోధైర్యం పెంపొంది సమాజం పట్ల సేవా దృక్పథంతో ఎదిగేలా తీర్చిదిద్దాలన్నారు. ప్రధాని వికసితభారత్, సీఎం కలలు కంటున్న స్వర్ణాంధ్ర, విజన్ 2047 లే లక్ష్యంగా విద్యార్థుల మక్కువ మేరకు, వినూత్న శైలిలో విద్య బోధన కొనసాగించేందుకు ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా ముందడుగులు వేయాలన్నారు. రానున్న 2026 - 27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ లక్ష్యాలను చేరుకునే దిశగా వడివడిగా అడుగులు వేయాలన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ముందడుగు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ఎంఈఓ డి వరప్రసాద్, ముసునూరు ఎంఈఓ బి సుబ్బారావు, ముసునూరు, నూజివీడు, ఆగిరిపల్లి, చాట్రాయి మండలాలలోని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెన్స్ పాల్గొన్నారు.

# నూజివీడు పట్టణంలో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ ఫుట్ పెట్రోలింగ్





**నూజివీడు,మార్చి 17 (వార్తాప్రభ) :** ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం,రహదారి నిబంధనలపై అవగాహన కల్పించడమే లక్ష్యం.ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఇన్స్పెక్టర్ సూచించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదాలను గుర్తించి వారి పై జరిమానాను విధించకుండా వారిచే హెల్మెట్ కొనుగోలు చేయించిన నూజివీడు టౌన్ ఇన్స్పెక్టర్. ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలను కాపాడే ఏకైక రక్షా కవచం హెల్మెట్ అని గుర్తుచేశారు.వేగం వద్దు ప్రాణం ముద్దు అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని, అతి వేగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు.తనిఖీల్లో భాగంగా మైనర్లు వాహనాలు నడపడం పై నూజివీడు టౌన్ ఇన్స్పెక్టర్ తీవ్రంగా స్పందించారు.పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాల బారిన పడేయవద్దని తల్లిదండ్రులకు సూచిస్తూ, చట్టపరమైన చర్యల గురించి వివరించారు.ద్విచక్ర వాహనాలకు ఉన్న సైలెన్సర్లను తొలగించి, భారీ శబ్దాలతో ప్రజలను ఇబ్బంది పెట్టే వాహనాలను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. ప్రయాణించే ప్రతి వాహనదారుడు తమ కోసం ఇంట్లో ఒక కుటుంబం వేచి చూస్తోందనే విషయాన్ని మర్చిపోకూడదని అన్నారు.ఈ ఫుట్ పెట్రోలింగ్ ద్వారా పట్టణ ప్రజలలో భద్రతా నమ్మకం పెరిగిందని, నేరాల నివారణకు ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పోలీస్ అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మిఠాయిలు పంపిణీ



**తిరువూరు,మార్చి 17 (వార్తాప్రభ) :** తిరువూరులోని జామియా మస్జీద్ నందు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ లో భాగంగా మిఠాయిలు పంపిణీ చేసిన వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్-నల్లగట్ల స్వామిదాస్ అనంతరం పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న స్వామి దాస్.తిరువూరు నియోజకవర్గ పరిధిలోని ముస్లింలకు స్వామి దాస్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు..బి

# రైతన్నా మీకోసం



**తిరువూరు,మార్చి 17 (వార్తాప్రభ) :** తిరువూరు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో ది.16.03.2026 నుండి 25.03.2026 వరకు (మార్చి 16,17,18, 23,24,25) రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి పి పద్మ తెలియచేశారు. రైతులకు పంచ సూత్రాలను వివరించి, రాబోయే ఖరీఫ్ సీజన్ లో పంటల సాగు యాక్షన్ ప్లాన్ గురించి రైతులకు వివరించడం జరుగుతుందని. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొని రైతులకు ప్రకృతి వ్యవసాయం మోడల్స్, ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ పై అవగాహన కల్పిస్తున్నారని తెలియచేశారు.

# స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైజ్




అమరజీవి పొట్టి శ్రీరాములు గారి విగ్రహం అమరావతిలో ఆవిష్కరించటం సంతోషదాయకం. ఆయన ప్రాణ త్యాగం ఫలితంగా సిద్ధించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మనం నివశించే అదృష్టం కారణంగా ఆయనతో ఆత్మీయ బంధుత్వం మనందరికీ ఉంటుంది. కుల భావన లేకుండా ఆయన చరిత్రను అందరం మన పిల్లలకు చెప్పాలి.

ఆయన పది సంవత్సరాల పైగా తన ఆశ్రమ జీవితం గడిపిన గుడివాడ పామర్రు రోడ్డు లోని కొమరోలు గాంధీ ఆశ్రమం ఒక సందర్శన స్థలంగా మారాలి. ఇక్కడి నుంచే ఆఖరి భోజనం చేసి ఆయన మద్రాసులో ఆమరణ నిరాహారదీక్షకు తరలి వెళ్లారనే అంశం భావితరాలకు ఆ స్థలంలో అందించాలి.

ఆయన చూపించిన ఆత్మ బలం ఈ తరాలకు మార్గదర్శకం కావాలి అని ఆకాంక్షిస్తూ...

ఓ త్యాగశీలి...నీ జీవితం...నీ 58 రోజుల దీక్షా శిబిరం...నీ అంతిమ క్షణాల ప్రాణదానం పై నిజాలను పరిశోధించే అవకాశం ఎందుకో తెలియదు నాకు ఇచ్చావు. అందుకు నీ వలెనే నేను ఏమి ఆశించకుండా పని చేసే సంకల్పం కూడా ఇచ్చావ్. గుడివాడతో ముడిపడిన నీ చరిత్రను పెద్దలు చెప్పగా ప్రపంచానికి అందించాను. అది తిరిగి తిరిగి నాకే వస్తుంటే నవ్వుకుంటున్నాను. ఆ చరిత్రను ప్రభుత్వ డాక్యుమెంటరీ గా కూడా చిత్రీకరించారు.
https://youtu.be/CnRmJPYp2wM?siRH7XdPr1wyf-fUw43k

కొందరు మాత్రం నిన్ను వైశ్యునిగానే చూస్తున్నారు.. వారికి కనువిప్పు కలిగించు... దేశభక్తి అందించు...
మంచి రోజులు వస్తాయని ఆశిస్తూ
నీకు ఘన నివాళులు...

----డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు (కపర్ది).

# స్త్రీలకి శక్తివంతమైన హక్కులను కలిగించిన పవిత్ర గ్రంథం ఖురాన్

## ఆవిర్భావమాసం "రంజాన్ ఇఫ్తార్ పార్టీ"




**విజయవాడ లీగల్,మార్చి 17 (వార్తాప్రభ) :** పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా బెజవాడ బార్ అసోసియేషన్ లో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు జనాబ్ ఏకే భాషా మరియు సీనియర్ న్యాయవాదులు అయినటువంటి జనాబ్ అబ్దుల్ మతిన్ అజ్గర్ అనీఫ్ సమీవుల్లా జిలాని సుభాని ల ఆధ్వర్యంలో న్యాయవాద మిత్రులకు మంగళ వారం సాయంత్రం ఐదున్నర గంటలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి రెండవ అదనపు జిల్లా జడ్జి ఏ సత్యానంద, ఏసీబీ కోర్టు జడ్జి భాస్కర్ రావు తో పాటు పలువురు న్యాయమూర్తులు మరియు నూతనంగా బార్ కౌన్సిల్ మెంబర్లుగా ఎన్నికైన చలసాని అజయ్ కుమార్, సుంకర రాజేంద్రప్రసాద్ లు హాజరైనారు. ఈ సందర్భంగా రెండవ వదినకు జిల్లా జడ్జి శ్రీ సత్యానంద గారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా జరుపుతున్న బెజవాడ బార్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ఎంతో కఠోరంగా ఉపవాస దీక్షను పాటించి ఈరోజు ఇఫ్తారీ పార్టీకి హాజరైన ముస్లిం సోదరులకు మరియు ఇతర సోదర న్యాయవాదులందరూ వచ్చి న్యాయమూర్తులతో ఇఫ్తారీ జరుపుకోవడం చాలా గొప్పగా ఉందని చెప్పారు. బెజవాడ బార్ అధ్యక్షులు అయిన శ్రీ ఏకే భాషా మాట్లాడుతూ ఈ విధంగా బార్ అసోసియేషన్ లో గత దశాబ్దం నుండి ఇఫ్తారీ విందుకు హాజరవుతున్న తోటి సహోదర న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలియజేసినారు ప్రతి సంవత్సరం ఇఫ్తారీ పార్టీ చేసుకోవడం కోసం సహకరిస్తున్న సీనియర్ న్యాయవాది అబ్దుల్ మతిన్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ రంజాన్ నెల లో ఖురాన్ ఆవిర్భవించిన నెలగా అదేవిధంగా తొలి స్త్రీకి ఆస్తి హక్కు కలిగించిన తొలి హోలీ పుస్తకంగా మరియు స్త్రీకి శక్తివంతమైన ఖుల ని ప్రసాదించి భూమిపైన స్త్రీ పురుషులు సమానమేనని ఒకరికి ఒకరు గౌరవించుకుంటేనే సమాజం ఉన్నత స్థితికి వెళుతుందని ఈ ఖురాన్ మాసంలో ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు,ఈ సందర్భంగా మరొక అతిథి అయిన జడ్జి భాస్కర్ రావు గారు మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి న్యాయవాదులతో రంజాన్నే కాకుండా గత అన్ని పండుగలు జరుపుకునే అవకాశం కలిగించిన బెజవాడ బార్ సభ్యులకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన బార్ కౌన్సిల్ సభ్యులు అయిన శ్రీ చలసాని అజయ్ కుమార్, శ్రీనివాసరాజు మరియు శ్రీ సుంకర రాజేంద్ర పసాద్ లు హాజరై ముస్లిం న్యాయవాదులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

# వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి -సీఐ కిషోర్ బాబు

● వెల్లటూరు లో హెల్మెట్ అవగాహనపై బైక్ ర్యాలీ






**జి.కొండూరు,మార్చి 17 (వార్తాప్రభ) :** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి గా హెల్మెట్ ధరించాలని మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.కిషోర్ బాబు పేర్కొన్నారు.మైలవరం ఏసీపీ వై.ప్రసాద రావు పర్యవేక్షణలో, మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ కిషోర్ బాబు మరియు జి.కొండూరు పోలీస్ స్టేషన్ ఎస్సై కె.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జి.కొండూరు మండలం లోని వెల్లటూరు, సీతారాంపురం మరియు భీమవరపాడు గ్రామాలలో పోలీస్ సిబ్బంది స్థానికులతో కలిసి హెల్మెట్ అవగాహనపై బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ సుమారు 100 మంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపకూడదనీ, చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదనీ, అధిక వేగం మరియు అధిక లోడుతో వాహనాలు నడపరాదనీ సూచించారు.రోడ్డు భద్రతలో భాగంగా ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలకు ప్రజలు సహకరించా లని కోరారు.నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెల్లటూరు గ్రామ నాయకుల సహకారంతో 30 హెల్మెట్లను ఉచితంగా వాహన దారులకు సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు,ఎస్సై కె.సతీష్ కుమార్ , గ్రామ నాయకులు బాలకృష్ణ, ఆంజనేయులు ఇతర నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.

# ప్రతిపక్షాల సృష్టి గ్యాస్ కొరత - బిజెపి

## - 4 షిప్పుల ద్వార ఇరాన్ నుండి గ్యాస్ రాక



**గుడివాడ,మార్చి 17 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వంపై కావలనే ప్రతి పక్షాలు ఇండియాలో గ్యాస్ కొరత అన్ని ప్రజలకు తప్పుడు సమాచరం ఇచ్చి లేని గ్యాస్ కొరతను సృషించిందని బిజెపి జిల్లా నాయకులు అంగడాల సతీష్, సూరే లక్ష్మీగాంధీ, పామర్తి రామకృష్ణ, పిల్లి మురళీకృష్ణ, బిజెపి పట్టణా, నందివాడ నియోజకవర్గల అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ(ఆర్కె), వాసుపల్లి రాంప్రసాద్‌లు అన్నారు. మంగళవారం స్థానిక బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో యుద్ధం జరుగుతున్న మన దేశానికి ఎట్టువంటి కొరత లేకుండా ఇరాన్ ప్రభుత్వం అదుకుంటుందన్నారు. గత రెండు రోజుల క్రితం మన దేశానికి 4షిప్పుల ద్వారా 58 మేట్రిక్ టన్నుల గ్యాసు రావడం జరిగిందన్నారు. లేని పోని గ్యాస్ కొరతను ప్రతిపక్ష పార్టీలు సృష్టించి, ఎపుడు లేని విధంగా గ్యాస్ కోసం ప్రజల నుండి ఒత్తిడి తీసుకు వస్తునరని విమర్శించారు. దేశాం కరోనా సమయంలో మన దేశ ప్రదాని కరోనాను జయంచే విధంగా ఏమిందమైన చర్యలు తీసుకున్నరో ప్రజలు గుర్తు పెట్టుకోవలన్నారు. దయచేసి వ్యాపారుస్తులు గృహ అవసరాలకు ఉపయోగ పడే గ్యాస్‌ను వాడి లేనిపోని కోరతను సృష్టించ వద్దన్నారు. అక్రమంగా గ్యాసు వ్యాపారాలు నిర్వహించే వారిపై స్థానిక తాలుక కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని కోరారు.

# "మాస్టర్" ఆర్.వి.ఎల్.కు ఐదవ సారి జాతీయ ఉత్తమ నటుడు అవార్డు

● కృష్ణ ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ కు జాతీయస్థాయిలో బహుమతుల పంట
● ఆర్.వి.ఎల్.కు మరియు వారి సహచర నటులు, నాటక బృందం కు అభినందన వెల్లువలు






ద్వారబంధాల చంద్రయ్యనాయుడు

**గుడివాడ, మార్చి 17 (వార్తాప్రభ) :** వీరవాసరం కళాపరిషత్ సేవా సంఘం అఖిల భారత స్థాయి నాటిక పోటీల్లో గుడివాడకు చెందిన కృష్ణ ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ బహుమతుల పంట పండింది. ప్రదర్శనలు కేవలం 10 అయినా, ఎప్పటికీ 41 బహుమతులు సాధించడం జరిగింది. ద్వార బంధాల చంద్రయ్య నాయుడు చారిత్రక నాటికను రచయిత పి.వి. సత్యనారాయణ , యువ దర్శకులు పెద్ది బోయిన కృష్ణ హితేష్ సారథ్యంలో ఈనెల 13 నుండి 16 వ తారీకు తో ముగిసిన జాతీయ స్థాయి నాటక పోటీల్లో రుద్రపాక ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఉత్తమ నటుడు అవార్డు ఐదోసారి ఈ నాటికి ద్వారా సాధించడం, గరిమెళ్ళ మంగమ్మ పాత్రధారి కుసుమ జూరీ అవార్డు, ఆహార్యం విశ్రాంత జీవశాస్త్ర ఉపాధ్యాయుడు పచ్చల శేషగిరి లను పలువురు ప్రముఖుల అభినందించడం జరిగింది. బిజెపి గుడివాడ నియోజకవర్గ అధ్యక్షులు దావులూరు సురేంద్రబాబు,చలసాని శ్రీకృష్ణ, యార్లగడ్డ సత్యనారాయణ, పిన్నమనేని భూపతి నాయుడు, గుడివాడ ఉప విద్యాశాఖ అధికారి కొండా రవికుమార్, నందివాడ మండల విద్యాశాఖ అధికారులు కొల్లూరి శ్రీనివాస్, డేవిడ్ రతన్ రాజుగారు రుద్రపాక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. సుబ్బారావు, సూరపనేని పరంధామయ్య, డొక్కు రాంబాబు,ప్రముఖ రియల్టర్ దాసరి మహేష్. తదితరులు అభినందనలు తెలిపారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయం, కాకర్లమూడి
## టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం.3/2026** **తేది. 17.03.2026**

కృష్ణాజిల్లా, పెడన మండలం, కాకర్లమూడి గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.26.03.2026 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ట్యాంక్ ఆపరేటర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- శ్రీమతి పరసా లక్ష్మీకుమారి**
**సర్పంచ్**
**కాకర్లమూడి గ్రామ పంచాయితీ**

**సం/- శ్రీ రాజులపాటి వెంకట శివ నాగరాజు**
**కార్యదర్శి**
**కాకర్లమూడి గ్రామ పంచాయితీ**

## గ్రామ పంచాయితీ కార్యాలయం, జింజేరు
## టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం.3/2026** **తేది. 17.03.2026**

కృష్ణాజిల్లా, పెడన మండలం, జింజేరు గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.26.03.2026 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ట్యాంక్ ఆపరేటర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- శ్రీ చిత్తజల్లు నరసింహాస్వామి**
**సర్పంచ్**
**జింజేరు గ్రామ పంచాయితీ**

**సం/- శ్రీ వి.హెచ్.ఎ.కె. బాలాజీ**
**కార్యదర్శి**
**జింజేరు గ్రామ పంచాయితీ**

## గ్రామ పంచాయితీ కార్యాలయం, పుల్లపాడు
## టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం.3/2026** **తేది. 17.03.2026**

కృష్ణాజిల్లా, పెడన మండలం, పుల్లపాడు గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.26.03.2026 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ట్యాంక్ ఆపరేటర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- శ్రీ క్రోవి రాంబాబు**
**సర్పంచ్**
**పుల్లపాడు గ్రామ పంచాయితీ**

**సం/- శ్రీ వి.హెచ్.ఎ.కె. బాలాజీ**
**కార్యదర్శి**
**పుల్లపాడు గ్రామ పంచాయితీ**

## గ్రామ పంచాయితీ కార్యాలయం, అచ్చయ్యవారిపాలెం
## టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం.3/2026** **తేది. 17.03.2026**

కృష్ణాజిల్లా, పెడన మండలం, అచ్చయ్యవారిపాలెం గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.26.03.2026 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | స్వీపర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- శ్రీ వేముల సత్యనారాయణ**
**సర్పంచ్**
**అచ్చయ్యవారిపాలెం గ్రామ పంచాయితీ**

**సం/- శ్రీ రాజులపాటి వెంకట శివ నాగరాజు**
**కార్యదర్శి**
**అచ్చయ్యవారిపాలెం గ్రామ పంచాయితీ**

## గ్రామ పంచాయితీ కార్యాలయం - జబర్లపూడి
## ఉయ్యూరు మండలం
## టెండరు ప్రకటన

**రె.క.నెం.03/2026** **తేదీ : 18.03.2026**

కృష్ణాజిల్లా, ఉయ్యూరు మండలం, జబర్లపూడి గ్రామపంచాయితీ ఈ దిగువ తెలిపిన షెడ్యూల్డ్ దాఖలా పనులు చేయుటకు రోజువారీ వేతనంపై కాంట్రాక్టు పద్ధతిపై ది. 01-04-2026 నుండి 31-03-2027 వరకు చేయుటకు అర్హులైన వారి నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది.28-03-2026వ తేది మధ్యాహ్నం 2-00 గం.ల వరకు గ్రామపంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. టెండర్లు నిర్ణీత ధరావత్తు చెల్లించి రశీదును టెండరుకు జతపర్చవలెను. వచ్చిన టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 3-30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. ఇతర వివరాలు గ్రామపంచాయితీ కార్యాలయం పనిచేయు వేళ్ళల్లో తెలుసుకోనవచ్చును.

| వ.నెం | పని వివరము | చెల్లించాల్సిన డిపాజిట్ |
|---|---|---|
| 1) | జబర్లపూడి గ్రామపంచాయితీ రక్షిత మంచినీటి పథకం మోటార్లు ఆపరేటర్ ఒక వ్యక్తి సేవలు (1) | రూ. 500/- |


**నోట్:**
1) సదరు టెండరు విషయంలో గతం లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి వెతనములు చెల్లించబడును.

**సం/- శ్రీ సూరపనేని శేషవరప్రసాద్**
**సర్పంచ్**
**గ్రామ పంచాయితీ -జబర్లపూడి**

**సం/- శ్రీ భీమిశెట్టి అజయ్‌కుమార్**
**కార్యదర్శి**
**గ్రామ పంచాయితీ -జబర్లపూడి**

# విద్యార్థులకు భోజనం నాణ్యత లేకుంటే చర్యలు తీసుకుంటాము...

-హెచ్చరించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన,మార్చి 17 (వార్తాప్రభ) :** పెడన మండలం ఊరిమి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన సమయానికి ఎవ్వరికీ తెలియకుండా కాగిత మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో కలిసి భోజనశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశించారు లేదంటే ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆ తర్వాత భోజనాలు చేస్తున్న విద్యార్థుల వద్దకు వెళ్లి, విద్యార్థులతో కలసి భోజనం చేస్తూ విద్యా బోధన విషయాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. అలాగే టీచర్ల కొరత గురించి ఉపాధ్యాయులను అడిగారు టీచర్ల కొరత, ఇతర సమస్యల గురించి ఒక రిపోర్ట్ కాపీ ఇవ్వాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఉపాధ్యాయులకు సూచించారు.

# ఉగాది పురస్కారానికి ఎంపికైన గుడివాడ వాసి ఎస్.ఐ శ్రీనివాస




**గుడివాడ,మార్చి 17 (వార్తాప్రభ) :** స్థానిక చౌదరి పేటకు చెందిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వి.శ్రీనివాసప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉగాది ఉత్తమ సేవా పతకానికి ఎంపిక అయినట్లు శ్రీనివాస్‌ప్ర సాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1984లో కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరినట్లు, 2010లో హెడ్ కానిస్టేబుల్‌గా ,2014 నుండి స్పెషల్ బ్రాంచ్ విభాగంలో పనిచేసి 2020లో సబ్ ఇన్స్పెక్టర్‌గా ప్రమోషన్ పొందినట్లు తెలిపారు. ప్రస్తుతం సిఐడి విభాగంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తునట్లు, 2020లో రాష్ట్ర ప్రభుత్వం నుండి సేవా పతాకం, పోలీస్‌శాఖ నుండి 103 రివార్డులు అందుకున్నట్లు అయన తెలిపారు.

# చలివేంద్రం ప్రారంభించిన - సర్పంచ్ కాకరాల సురేష్



**గుడివాడ,మార్చి 17 (వార్తాప్రభ) :** నందివాడ మండలంలోని వెంకటరాఘవపురంలో గ్రామ సర్పంచ్ కాకరాల సుభాష్ చంద్రబోస్(సురేష్) ఆధ్వర్యంలో చలివేంద్రం పారంభంచారు. మంగళవారం వెంకటరాఘవపురంలోని షాలేము ప్రార్థన మందిరం అవరణలో ఏర్పాటు చేసిన వేసవి చలివేంద్రాన్ని సర్పంచ్ సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు మజ్జిగా కూడ ఆయన పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో పాస్టర్ జి.సువర్ణబాబు, వనిత, పి.దానియేల్, శారమ్మ, అట్లూరి మురళీ, మల్లయ్య, శివలక్ష్మణారావు, జి.రాజేష్, లక్ష్మి, శివమ్మ, తదితరులు, పాల్గొన్నారు.

# లంకలకలవగుంటలో రైతన్న మీకోసం



**పెడన,మార్చి 17 (వార్తాప్రభ) :** ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు రైతులకు అవగాహన కల్పించడం కోసం పెడన మండలం పరిధిలో "రైతన్న మీ కోసం" కార్యక్రమాన్ని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ స్థానిక అధికారులు కూటమి నాయకులతో కలిసి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 47 లక్షల మంది రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల ద్వారా రూ.2677 కోట్ల ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. వ్యవసాయ అధికారులు వ్యవసాయ అభివృద్ధికి ఊతమిచ్చే పంచ సూత్రాలతో పాటు వివిధ అంశాలపై రైతులకు ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అర్జా నగేష్ సలపాటి ప్రసాద్ శీరం ప్రసాద్ జనసేన మండల అధ్యక్షులు ఊసా వెంకయ్య కట్టా సతీష్ గంధం గోపాలకృష్ణ కార్యకర్తలు అధికారులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు


# కృత్తివెన్నులో రైతన్న నీకోసం కార్యక్రమం... పాల్గొన్న కూటమి నాయకులు....



**కృత్తివెన్ను,మార్చి 17 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం కృత్తివెన్ను గ్రామంలో మంగళవారం నాడు రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని పెడన నియోజకవర్గం శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు కూటమి సభ్యులు రైతుల ఇళ్లకు నేరుగా వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయానికి ఊతమిచ్చే పంచ సూత్రాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 47 లక్షల మంది రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల ద్వారా రూ.2677 కోట్ల ఆర్థిక సహాయం రైతులకు అందజేయడం జరిగిందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి గుత్తేదారులకు సులభరీతిన కంకర, ఇసుక, మట్టి

-భూగర్భ వనరులు, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా



**అమరావతి,మార్చి 17 (వార్తాప్రభ) :** అమరావతి పనుల పురోగతిలో అంతర్భాగమైన కంకర , ఇసుక, మట్టి వంటివి గుత్తేదారులకు సులభరీతిన లభించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని భూగర్భ వనరులు, గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి , తిరుపతి ఆర్థిక మండలి సిఇఓ ముఖేష్ కుమార్ మీనా అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు అదేశాల మేరకు అన్ని రకాల మైనింగ్ అనుమతుల విషయంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, నిబంధనల సరళీకరణను కూడా చేపట్టామన్నారు. సిఆర్డిఎతో కలిసి అమరావతి నిర్మాణ పనులకు సంబంధించి ప్రధాన గుత్తేదారులుగా ఉన్న ఎల్ అండ్ టి, మేఘా, ఎన్ సిసి, బిఎస్ సిపిఎల్, ఆర్ విఆర్ సంస్థల ప్రతినిధులతో మీనా మంగళవారం సచివాలయం వేదికగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ గుత్తేదారుల ఆకాంక్షల మేరకు సాధ్యమైనంత తక్కువ దూరంలోనే ఈ వనరులు లభించేలా చర్యలు చేపట్టామన్నారు. రానున్న రోజుల్లో ఇంకా ఎంతమేర గ్రావెల్ , మట్టి, ఇసుక వంటివి అవసరం అవుతాయన్న దానిపై అంచనాలు సమర్పిస్తే తదనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేస్తామని వివరించారు. కృష్ణా జిల్లాలో అటవీ అనుమతుల పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుత్తేదార్లు మీనా దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ బాలాజీ నుండి వివరాలు తీసుకున్నారు. ఎట్టి పరిస్థితులలోనూ ప్రతి సమస్యకు పరిష్కారం చూపవలసిందేనని, సమస్యల పేరిట పనులు అగేందుకు వీలు లేదని స్పష్టం చేసారు. కలెక్టర్ల సదస్సులో సిఎం ఏమి సూచించారన్న దానిని పరిగణన లోకి తీసుకోవాలని, సమస్యలకు పరిష్కారం చూపేందుకే మనం ఉన్నామన్న విషయాన్ని గుర్తించాలని పేర్కొన్నారు. సిఆర్ డిఎ కమీషనర్ కన్నబాబు మాట్లాడుతూ మంచి మెటిరియల్ లభించాలంటే కొన్ని సందర్భాలతో దూరం వెళ్లవలసి రావాచ్చని గుత్తేదార్లు సహకరించాలని తెలిపారు. గుత్తేదార్లు మాట్లాడుతూ గతంతో పోల్చితే అనుమతులు వేగవంతం అయ్యాయని సంతోషం వ్యక్తం చేసారు. తమకు అవసరమైన కేటాయింపులు జరుగుతున్నాయని వివరించారు. సమావేశంలో భూగర్భ వనరులు, గనుల శాఖ సంచాలకులు చంద్రశేఖర్ , సమీప జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు ఈ హైబ్రిడ్ సమావేశంలో పాల్గొన్నారు.

# నీటిపారుదల అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించిన కాగిత



**కృత్తివెన్ను,మార్చి 17 (వార్తాప్రభ) :** మల్లేశ్వరం నీటిపారుదల శాఖ భవనం నందు నీటిపారుదల అధికారులతో మంగళవారం పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖ నుంచి రైతులకు గాని ప్రజలకు గాని ఎటువంటి సమస్యలు రాకుండా చూసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రజలకు అవసరమైన త్రాగునీరు, వ్యవసాయానికి అవసరమైన సాగునీరు అందించే పలు అంశాలపై అధికారులు నాయకులు చర్చించారు. నియోజకవర్గంలో బంటుమిల్లి కృత్తివెన్ను మండలాల్లోని పంట కాలువలు డ్రైన్లు పూడిక తీయాలని, సార్వా పంటకు అవసరమైన నీరు అందించడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను, బంటుమిల్లి మండలాలకు సంబంధించిన, డి సి చైర్మన్లు, వైస్ డిసి చైర్మన్లు, గ్రామాల నీటి సంఘం ప్రెసిడెంట్లు, కూటమి నాయకులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు..

# రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్‌గా ఉప్పలపాటి శ్రీనివాసరాజు విజయం



ఉప్పలపాటి శ్రీనివాసరాజు, సుంకర రాజేంద్రబాబు




బెల్లాన రవిని లను సన్మానిస్తున్న న్యాయవాదులు

**విజయవాడలీగల్,మార్చి 17 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నిక...లో బెజవాడ బార్ అసోసియేషన్‌కు చెందిన సీనియర్ న్యాయవాది ఉప్పలపాటి శ్రీనివాసరాజు విజయం సాధించారు. బిబిఎ మెంబరుగా 1988లో న్యాయవాద వృత్తి ప్రారంభించారు. బెజవాడ బార్ అసోసియేషన్‌లో క్రమశిక్షణా సంఘం అధ్యక్షునిగా పనిచేశారు. కేంద్రప్రభుత్వ బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీల తరపున స్టాండింగ్ కౌన్సిల్ మెంబరుగా సేవలు అందిస్తున్నారు. అలాగే భారతీయ జనతాపార్టీ అధికార ప్రతినిధిగా పనిచేసి, ప్రస్తుతం బిజెపి రాష్ట్ర హెడ్‌క్వార్టర్స్ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు న్యాయవాదులు మొదటి ప్రాధాన్యత ఓట్లను వేసి గెలిపించారు. దీంతో 2026 నుండి 2030 వరకు బార్ కౌన్సిల్ మెంబరుగా పదవిలో ఉంటారు.

**బెల్లాన రవి విజయం..** రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో విజయనగరంకు చెందిన బెల్లాన రవి విజయం సాధించారు. విజయనగరం బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా, ఎన్‌డిపిఎస్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబరుగా, ప్రభుత్వ న్యాయవాదిగా పలు పదవులు అధిరోహించి, ప్రస్తుతం నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరోలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తున్నారు. సివిల్, క్రిమినల్ కేసులలో దిట్టగా పేరుపొందారు.

# గూడూరు మండలంలో రైతన్నా మీకోసం వారోత్సవాలు



**పెడన,మార్చి 17 (వార్తాప్రభ) :** మండలంలోని రామన్నపేట ఆకుమర్రు గ్రామాల్లో సోమవారం గూడూరు మండల పార్టీ అధ్యక్షుడు గోపి నాగబాబు ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి కరపత్రాలు పంచుతూ పీఎంకిసాన్ , అన్నదాత సుఖీభవ పథకాల గురించి అవగాహన కల్పించారు.కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు నేరుగా రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్న విషయంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఆకుమర్రు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ బొల్లా రాజేష్, రామన్నపేట పిఎసిఎస్ చైర్మన్ మురాల దనేష్, కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# లయన్స్ గవర్నర్ అఫీషియల్ విజిట్



**విస్సన్నపేట,మార్చి 17 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో జిల్లా లయన్స్ గవర్నర్ వివిపిఎస్ ఆంజనేయులు లక్ష్మీ దంపతులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సెయింట్ తెరిసా పదో తరగతి స్టూడెంట్స్ కు పౌష్టికాహారం, నరసాపురం గురుకుల పాఠశాల విద్యార్థులకు సౌకర్యాలు కల్పించే లక్ష్యంగా విద్యుత్ ట్యూబ్లైట్లు, టాప్స్, నరసాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ కు స్పోర్ట్స్ కిట్ అందించారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే కూనప రాజు పర్వ కుట్టు శిక్షణ నేర్చుకునే మహిళలకు మెటీరియల్ ఇచ్చారు. నరసాపురం సూర్య లక్ష్మీనారాయణ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ గవర్నర్ శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ గవర్నర్ అభ్యర్థి వై గాంధీ, జిల్లా జీఎస్టీ కోఆర్డినేటర్ కే ముత్య ప్రసాద్, క్యాబినెట్ సెక్రటరీ ఎం చక్రధర్ ఇతర జిల్లా నాయకులు విస్సన్నపేట లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

## బోరు వేయించిన రాజ్య సభ సభ్యులు వద్దిరాజ్ రవిచంద్ర



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి) సుజాతనగర్, కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని సుజాతనగర్ 22వ డివిజన్ ప్రజల కోరిక మేరకు టిఆర్ఎస్ యువ నాయకులు అలవాల కార్తీక్ మంచినీళ్ల వసతి కల్పించమని కోరగా మంగళవారం రాజ్యసభ సభ్యులు వద్దిరాజ్ రవిచంద్ర బోర్ వేయించారు ఈ సందర్భంగా స్థానిక ప్రజానీకం మాట్లాడుతూ ఎలక్షన్లో ఇచ్చిన వాగ్దానాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పందించి మంచినీటి వసతి కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్దమల నరేంద్ర ప్రసాద్ , గాజుల కృష్ణ , మొహమ్మఇర్ఫాన్, షేక్ సాజిత్ షేక్ఆసిఫ్ ,శేషాద్రి కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## రైతు భరోసాకు రైతులు దరఖాస్తు చేసుకోవాలి




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి) సుజాతనగర్, మండలం పరిధిలోని భూమి కలిగి ఉండి కొత్తగా పట్టా పాస్ పుస్తకం వచ్చిన రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని జి, నర్మద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సహాయం కింద పంపిణీ చేసే రైతు భరోసా కోసం ఇటీవల కొత్తగా 28/2/2026 వరకు పట్టా వచ్చిన వాళ్లు పట్టా పాస్ పుస్తకం, ఆధార కార్డు, బ్యాంకు అకౌంట్ వివరాలను, వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందజేసి రైతు భరోసా పొందాలని సూచించారు.

## పర్యావరణ పరిరక్షణ సదస్సులో ప్రజా పెదవిరిపు

**రౌతులపూడి మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రౌతులపూడి మండలం ఎస్ పైడిపాల గ్రామ శివారులో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రజాభి పరిరక్షణ సేకరణ సమావేశం ఏర్పాటు చేశారు రౌతులపూడి మండలం ఎస్ పైడిపాల గ్రామంలో సర్వే నెంబరు 15 బై పి రోడ్డు మెటల్ లో 4.645 హెక్టార్ల విస్తీర్ణంలో డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ ఇబ్రహీంపట్నం వారు నిర్వహించిన సర్వేలో శ్రీ కూచిపూడి వీరబాబు తాళ్లూరు హోల్డర్గా లీజు దక్కించుకుంది రౌతులపూడి మండలం కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ ఏపీ ఎంఎంఆర్ 2022 ప్రకారం జీవోఎంఎస్ నెంబర్ 13 ఇండస్ట్రీస్, కామర్స్ 14 3 2022 ద్వారా నిర్ణయించబడింది అని సర్వే నెంబరు 15 బైపి లో 4.645 హెక్టార్లో రోడ్డు మేట్టల కోసం క్వారీ లీజును మంజూరు చేయాలని సూత్రప్రయంగా నిర్ణయించారని కూచిపూడి వీరబాబు అండ్ సంస్థ వివరించారు. కూచిపూడి వీరబాబు అండ్ మైనింగ్ సంస్థకు 10 సంవత్సరాల కాల పరిమితితో నోటీసు నెంబరు 33 8 బై ఈ వేలం 2023 తేదీ 8 10 24 లీజు మంజూరు చేసి ఉన్నారని తెలిపారు. పెద్దాపురం ఆర్డీవో శ్రీధర్ అధ్యక్షతన జరిగే ఈ ప్రజాభి సేకరణ గజిబిజిగా సాగింది. ఈ ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో 15వ సర్వేనెంబర్ లో జరిగిన ఈ సదస్సుకు అనేక సమస్యలు ప్రజల నుంచి వెలువెత్తె ఆ సర్వే నెంబర్ కోరి లో దిగువనున్న రైతులకు న్యాయం చేసి ఈ కోరిని మంజూరు చేయవలసిందిగా రైతులు కోరారు. అలాగే ఆ సంస్థల ఇరువైపులా మొక్కలు మెటల్ వెళుతున్నటువంటి లోడును పరిమితికి మించి వేయకూడదని అలాగే రోడ్డు విస్తీర్ణం పెంచాలని అనేక సమస్యలపై ప్రజలు కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగ భృతి కల్పించాలని స్థానిక ప్రజలు ఈ ప్రజాభిషేకంలో తమ గొంతు వినిపించారు. విన్న యాజమాన్యం ప్రభుత్వానికి అనుగుణంగానే పనిచేస్తామని పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా తమ వంతుగా కృషి చేసి ప్రజలకు అన్ని సమస్యలు పరిణంలోకి తీసుకొని ప్రతి సమస్య తూచా తప్పకుండా చేస్తామని యాజమాన్యం తెలిపింది.

## మాయమైన మమకారం!!




నాడు నూరేళ్ల ఆయుష్షు.. పచ్చని పందిరి కింద
ఏడడుగుల బంధం.. ఏకమైన మనసుల విందు
కష్టమొచ్చినా సుఖమొచ్చినా.. అందరూ అండగా
కంటిపాపలా చూసుకునే.. ప్రేమానురాగాల పండగ!!
నేడు కాలం మారింది.. బతుకు చిత్రం చెదిరింది
ఐదు పదుల ఆయువుకే.. ఆశలన్నీ అలిసిపోయాయి
కనికరం లేని లోకం.. కల్మషంతో నిండిపోయింది
ప్రేమ అన్న మాటకు.. అర్థమే మారిపోయింది!!
పేగు బంధాలన్నీ.. వెండి కాసుల వేటలో
రక్త సంబంధాలు.. కేవలం ఫోన్ పలకరింపుల్లో
మమత అన్న మాధుర్యం.. మచ్చుకైనా కానరాదు
స్వార్థమనే గోడల మధ్య.. ఆత్మీయత బందీ అయ్యింది!!
కలుపుకుపోయే తత్వం.. కనుమరుగై పోతోంది
తన అన్న అహంతో.. మనిషి ఒంటరి అవుతున్నాడు
ఆనందం అన్నది.. ఐదేళ్ల ముచ్చటగానే మిగిలింది
అనుబంధాల పందిరి.. నిలువునా కూలిపోతోంది!!
కనువిప్పు కలగాలి.. కల్మషం వీడిపోవాలి
మళ్ళీ ఆ పాత రోజులు.. ఇంటి ముంగిట చేరాలి
పంచుకుంటే పెరుగుతుంది.. అసలైన ఆనందం
మనుషుల మధ్య పెరగాలి.. మాయని అనుబంధం!!

**గడ్డం సంతోష్ రాజ్ గౌడ్**
గోదావరిఖని

## క్రీడా ఆణిముత్యాల కోసం అన్వేషణ!!

● 24న మండల స్థాయి స్పోర్ట్స్ సెలక్షన్స్ ● గోల్డెన్ ఛాన్స్.. స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకు ఆన్‌లైన్ ఎంట్రీ ఫామ్‌తో ఉదయం 9లోపు హాజరు కావాలి ● రామగుండం ఎం.ఈ.ఓ. జింక మల్లేష్



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 17 (వార్తాప్రభ ప్రతినిధి)** తెలంగాణలోని స్పోర్ట్స్ స్కూళ్లలో 4వ తరగతి ప్రవేశాల కోసం ఈనెల 24న ఉమ్మడి రామగుండం మండల స్థాయి క్రీడా ఎంపికలు జరగనున్నాయి. జ్యోతినగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే ఈ ఎంపిక పోటీల వివరాలను రామగుండం మండల విద్యాధికారి జింక మల్లేష్ వెల్లడించారు. ఈ ఎంపికల్లో పాల్గొనదలచిన విద్యార్థులు ఆన్‌లైన్ ఎంట్రీ ఫామ్‌తో పాటు ఎలిజిబిలిటీ ఫారమ్‌ను వెంట తెచ్చుకోవాలని, ఉదయం 9 గంటలకు మైదానంలో రిపోర్టు చేయాలని ఆయన సూచించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి ఎంపికైన క్రీడాకారులకు ఈనెల 28వ తేదీన జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు, తల్లిదండ్రులు ఇతర పూర్తి వివరాల కోసం 9849798320 అనే ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ ఎంపికలు దోహదపడతా యని విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారు. నిర్ణీత సమయంలోగా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరుతున్నారు.

## బంధం చెరువు ఎఫ్.టి.ఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు...?

● క్షేత్రస్థాయిలో కమిషనర్ డాక్టర్ జి. సృజన తనిఖీ ● లాల్‌సాబ్‌గూడ మెయిన్ రోడ్డు వద్ద నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన సీఎమ్‌సీ కమిషనర్. ● నీటిపారుదల, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ శాఖల సమన్వయంతో సరిహద్దుల గుర్తింపునకు ఆదేశం. ● చెత్త సేకరణ కేంద్రాల వద్ద నిఘాకు సీసీటీవీ కెమెరాలు, గ్రీన్ మ్యాట్ల ఏర్పాటుకు సూచన.










**గాజులరామారం, మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి. సృజన (ఐఏఎస్) మంగళవారం గాజులరామారం సర్కిల్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. ముఖ్యంగా బంధం చెరువు పరివాహక ప్రాంతాలు, లాల్‌సాబ్‌గూడ మెయిన్ రోడ్డు వెంబడి జరుగుతున్న నిర్మాణాలను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**బఫర్ జోన్ ఆక్రమణలపై ఉక్కుపాదం** లాల్‌సాబ్‌గూడ ప్రధాన రహదారిపై జరుగుతున్న ఒక నిర్మాణ స్థలాన్ని సందర్శించిన కమిషనర్, అది చెరువు ఎఫ్.టి.ఎల్ లేదా నిర్ణయించిన బఫర్ జోన్ పరిధిలోకి వస్తుందా అని ఆరా తీశారు. దీనిపై నీటిపారుదల, టౌన్ ప్లానింగ్ మరియు రెవెన్యూ శాఖలు సంయుక్తంగా సర్వే నిర్వహించి సరిహద్దులను స్పష్టంగా గుర్తించాలని ఆదేశించారు. పత్రాల పరిశీలన పూర్తయ్యే వరకు ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోవద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు.

**పారిశుధ్యంపై ప్రత్యేక నిఘా** అనంతరం బంధం చెరువు ప్రాంతాన్ని సందర్శించిన కమిషనర్, చెత్త సేకరణ కేంద్రాల వద్ద అపరిశుభ్రతపై అసహనం వ్యక్తం చేశారు. అక్కడ గ్రీన్ మ్యాట్స్ ఏర్పాటు చేయాలని, స్థానికులు రోడ్లపై చెత్త వేయకుండా సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్, సీసీపీ వెంకన్న, అడిషనల్ సీసీపీ శైలజ, ఏసీపీ సుమిత్ర, డీవై ఈఈ నిఖిల్ రెడ్డి, డీవై ఈఈ అనురాగ్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యువత ప్రాణాలు కాపాడండి

● పాఠ్యాంశాల్లో 'ఈత'ను చేర్చాలని దశాబ్ద కాలంగా పోరాటం! ● సరదా కోసం వెళ్లే యువత జల సమాధి కావద్దంటే విద్యుత్ నేర్పడమే మార్గం. ● ఈత నేర్చుకున్న విద్యార్థులకు 'అదనపు మార్కులు' కేటాయించాలి. ● విద్యాశాఖ ఉన్నతాధికారులకు పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ విన్నపం.



**కుత్బుల్లాపూర్, మార్చి 17, (వార్తాప్రభ)** : సరదా కోసం చెరువులు, కుంటలు, కాలువల్లోకి దిగి ఈత రాక ప్రాణాలు కోల్పోతున్న అమాయక యువతను చూసి సమాజం ఆవేదన చెందుతోంది. ఈ మరణాలను అరికట్టాలంటే కేవలం హెచ్చరిక బోర్డులు పెడితే సరిపోదని,"ఈత ఒక జీవన రక్షక సాధనం" అని గుర్తించాలని పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ డిమాండ్ చేస్తున్నారు. గత 10 ఏళ్లుగా ఈతను పాఠ్యాంశాల్లో ఒక భాగంగా చేర్చాలని ఆయన చేస్తున్న పోరాటం నేటికీ అధికారుల దృష్టికి చేరకపోవడం విచారకరం.

**ఒక తల్లి ఆవేదన.. ఒక తరం భవిష్యత్తు!** బిడ్డ కోసం తల్లి పడే తపనను ప్రస్తావిస్తూ.. "సంతానం కావాలని రాయికి, రప్పకు, చెట్టుకు, పుట్టకు మొక్కుతారు. అంతటి కష్టంతో పొందిన బిడ్డలు, ఈత రాక జలసమాధి అవుతుంటే ఆ తల్లిదండ్రుల కడుపుకోత వర్ణనాతీతం" అని రవీందర్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం, విద్యాశాఖ మేల్కొని భావితరాల యువకులను కాపాడుకోవాల్సిన బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు.

**ప్రభుత్వానికి ముఖ్యమైన సూచనలు:** రెండు మార్కుల ప్రోత్సాహకం : ఈత నేర్చుకున్న విద్యార్థులకు విద్యాశాఖ ప్రత్యేకంగా 2 మార్కులు కేటాయించాలి. దీనివల్ల ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఈత నేర్చుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహిస్తారు.


**పాఠ్యాంశాల్లో ప్రాధాన్యత** : ఈతను కేవలం ఆటగా కాకుండా ఒక సాధనగా గుర్తించి, స్కూల్ సిలబస్‌లో చేర్చాలి.

**తల్లిదండ్రుల సహకారం** : థియరీ క్లాసులు పాఠశాలలో చెప్పినా, ప్రాక్టికల్ గా తల్లిదండ్రులు లేదా నిపుణుల సమక్షంలో ఈత నేర్చుకునేలా ప్రోత్సహించాలి.

**నాయకులకు, అధికారులకు విజ్ఞప్తి:**రాజకీయ నాయకులు, విద్యాశాఖ ఉన్నతాధికారులు మేల్కొని యువతను కాపాడాలని రవీందర్ ముదిరాజ్ ఈ సందర్భంగా బహిరంగ లేఖ ద్వారా విన్నవించారు.

## నిజాంపేట్‌లో మున్సిపల్ అధికారుల ఉక్కుపాదం

● మూడు అక్రమ కట్టడాల కూల్చివేత ● రుద్ర ఇన్‌ఫ్రా, ప్రగతినగర్, రెడ్డి అవెన్యూలో భారీ కూల్చివేతలు. ● డెప్యూటీ కమిషనర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన ఏసీపీ, టౌన్ ప్లానింగ్ సిబ్బంది. ● నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని అధికారుల హెచ్చరిక.









**నిజాంపేట్, మార్చి 17, (వార్తాప్రభ)** : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలపై అధికారులు మంగళవారం విరుచుకుపడ్డారు. డెప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు ఏసీపీ, టౌన్ ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి మూడు భారీ అక్రమ కట్టడాలను నేలమట్టం చేశారు.

**కూల్చివేతల వివరాలు:**మున్సిపల్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో అనుమతి లేకుండా చేపట్టిన నిర్మాణాలను గుర్తించి ఈ చర్యలు తీసుకున్నారు.రుద్ర ఇన్‌ఫ్రా: ప్లాట్ నంబర్ 27 (పార్ట్), 28 (పార్ట్), 41పి మరియు 42 లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. అలాగే ప్రగతినగర్ ప్లాట్ నంబర్ 227 లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలను తొలగించారు. రెడ్డి అవెన్యూ ప్లాట్ నంబర్ 1/ఎ లో చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని అధికారులు ధ్వంసం చేశారు.

**అధికారుల హెచ్చరిక**మున్సిపాలిటీ నుండి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా భవన నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా సరే వదిలిపెట్టబోమని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కొనుగోలుదారులు కూడా ఇళ్లు లేదా ప్లాట్లు కొనే ముందు అవి మున్సిపల్ అనుమతి పొందినవా కాదా అని సరిచూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం




భద్రాద్రి కొత్తగూడెం మార్చి 17 :(వార్తా ప్రభ ప్రతినిధి) సుజాతనగర్, మండలంలోని పాత అంజనాపురం రైతు వేదిక లో ప్రకృతి వ్యవసాయం పై రైతులకు శిక్షణా కార్యక్రమం వ్యవసాయ అధికారి జి నర్మద మంగళవారం నిర్వహించారు అనంతరం రైతులకు కిట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాత అంజనాపురం సర్పంచ్ ఎట్టి లక్ష్మి ,, ఏఈఓ నరసింహ, హార్టికల్చర్ అధికారి దేవో ప్రసాద్, ఆయిల్ పామ్ ఫీల్ అధికారి అనిల్ , రైతులు అమ్మ, భాగం కృష్ణ పాల్గొనారు

## రంజాన్ మాసం శాంతి, సామరస్యానికి ప్రతీక -ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి ,మార్చి 16 (వార్తాప్రభ):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని హైదర్‌నగర్ డివిజన్ సెట్విన్ కాలనీలో బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ,మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.పేద కుటుంబాలు పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం బట్టల పంపిణీ చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,ముస్లిం మత పెద్దలు,కాలనీవాసులు పాల్గొన్నారు.

## మార్చి 21 వరకు "గాంధీ శిల్ప బజార్ హస్త కళా ఉత్సవం"

### ప్రేక్షకులను అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు





**శేరిలింగంపల్లి,మార్చి 17 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న "గాంధీ శిల్ప బజార్" హస్తకళా ఉత్సవం మార్చి 21 వరకు సందర్శకులకు అందుబాటులో ఉంది.డెవలప్మెంట్ కమిషనర్ హ్యాండీక్రాఫ్ట్స్, టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ,భారత ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ సంయుక్తంగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి హస్తకళాకారులు పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో శ్రీ బాలాజీ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను అలరించింది.వివిధ నృత్యాంశాలను నిహారిక, దివ్య, మధులిక తదితరులు ప్రదర్శించి మెప్పించారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను వేయించుకోవాలి- కలెక్టర్ రాజర్షి షా

**అదిలాబాద్ మార్చ్ 17(వార్తాప్రభ):**పశువుల సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సామూహిక ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.ప్రజాపాలనబిప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం తలమడుగు మండల కేంద్రంలోని పశువైద్యశాలలో 8వ విద్యా జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ,అవగాహన కల్పించే ప్రచార రథాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా పశువులకు టీకాలు వేసే ప్రక్రియను స్వయంగా పరిశీలించి,కార్యాలయ ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటి నీరుపోశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లావ్యాప్తంగా ఉన్న 2,90,000 ఆవులు, 48,000 గేదెలకు ఈ నెల రోజుల పాటు సాగే ప్రత్యేక కార్యక్రమంలో టీకాలు వేయనున్నట్లు తెలిపారు.పశువులకు వచ్చే గాలి కుంట వ్యాధి వల్ల పాడి రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంది అని అందుకే రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.